కరీంనగర్ వార్త

శుక్రవారం 9, డిసెంబర్ 2022 16 పేజీలు


## దళిత బంధు విజయగాథల బుక్లెట్‌ను సీఎంకు అందజేసిన కలెక్టర్



16లో...



విద్యార్థుల కడుపు నింపుతున్న కార్మికులు

బిల్లులు రాక అవస్థలు

2 లో..

## మధ్యాహ్న భోజనం కార్మికుల

# విల..విల

సిరిసిల్ల, ప్రభాతవార్త : ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పథకం పెట్టడంతో పేద విద్యార్థులు ఆనందంగా ఉన్నారు. విద్యార్థులు పాఠశాలలో విద్యను అభ్యసిస్తూ కడుపునిండా భోజనం దొరుకుతుందని వస్తున్నారు. పాఠశాలలో విద్యార్థుల హాజరు శాతం కూడా పెరిగింది. రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు కడుపు నింపుతున్న మధ్యాహ్న భోజనం కార్మికులు బిల్లులు రాక అవస్థలు పడుతున్నారు. జిల్లాలో ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో సుమారు 42 వేల మంది విద్యార్థులు ఉన్నారు. మధ్యాహ్న భోజనం కార్మికులు విద్యార్థుల కడుపు నింపడానికి కిరాణా సరుకుల కోసం నానా తంటాలు పడుతున్నారు.

వివాహానికి హాజరైన

# సీఎం కేసీఆర్

ఘనస్వాగతం పలికిన జిల్లా ప్రజా ప్రతినిధులు,అధికారులు

కూతురు పెళ్లిలో సర్దార్‌కు గిఫ్ట్ ఇచ్చిన సీఎం



కరీంనగర్ బ్యూరో,ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు కరీంనగర్‌లో పర్యటించారు. గురువారం ఎర్రవెల్లి అగ్రికల్చర్ ఫామ్ హౌజ్ నుంచి హెలికాప్టర్ ద్వారా కరీంనగర్ జిల్లా కేంద్రంలోని రీజనల్ స్పోర్ట్స్ స్కూల్ హెలిప్యాడ్ వద్దకు ముఖ్యమంత్రి చేరుకున్నారు. జిల్లా కేంద్రానికి వచ్చిన ముఖ్యమంత్రి కేసిఆర్‌కు, రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్, రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యాక్షుడు బోయినపల్లి వినోద్ కుమార్, ఎమ్మెల్సీలు సంతోష్ కుమార్, కౌశిక్ రెడ్డి, జిల్లా పరిషత్ ఛైర్మన్ కనుమల్ల విజయ, రాష్ట్ర సాంస్కృతిక సారథి ఛైర్మన్, ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, చొప్పదండి ఎమ్మెల్యే సుంకే రవిశంకర్,జిల్లా కలెక్టర్ ఆర్‌వి కర్ణన్, ఐజి నాగిరెడ్డి,సీపీ సత్యనారాయణలు పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనస్వాగతం పలికారు.

2వ పేజీలో...

డిసెంబర్ నెలాఖరు వరకు మండలానికి రెండు చొప్పన

## పాఠశాలల్లో పనులు పూర్తి చేయాలి

రాష్ట్ర విద్యా శాఖ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి




2వ పేజీలో...

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** మండలానికి రెండు పాఠశాలల చొప్పున మన ఊరు మన బడి పాఠశాల పనులు డిసెంబర్ నెలాఖరు వరకు పూర్తి చేసి ప్రారంబానికి సన్నద్ధం చేయాలని రాష్ట్ర విద్యా శాఖ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. గురువారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర విద్యా శాఖ మంత్రి సబిత్రా ఇంద్రారెడ్డి, టిఎస్ఈడబ్ల్యూఐడిసి ఛైర్మన్ రావు శ్రీధర్ రెడ్డి, విద్యా శాఖ కార్యదర్శి వాకాటి కరుణ, పాఠశాల విద్యా సంచాలకులు శ్రీదేవసేనలతో కలిసి మన ఊరు మన బడిపై జిల్లా కలెక్టర్‌లు, సంబంధిత అధికారులతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించారు.



16 లో..

18 సంవత్సరాలు నిండిన యువతి, యువకులు

## ఓటరుగా నమోదు చేయాలి

- రాష్ట్ర ఎన్నికల సంయుక్త ప్రధాన అధికారి రవికిరణ్

# వివాహానికి హాజరైన సీఎం కేసిఆర్

మొదటి పేజీ తరువాయి...

సీఎం కేసిఆర్ అక్కడినుంచి కరీంనగర్‌లోని వి-కన్వేన్షన్ బొమ్మకల్‌లో జరుగుతున్న మాజీ మేయర్ సర్ధార్ రవీందర్ సింగ్ కూతురు వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వివాహానికి హాజరైన ముఖ్యమంత్రి కేసిఆర్, ఎవరు ఊహించని విధంగా రాష్ట్ర సివిల్ సప్లయ్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్‌గా సర్ధార్ రవీందర్ సింగ్‌ను నియమించారు.

**కూతురు పెళ్లిలో సర్ధార్‌కు గిఫ్ట్ ఇచ్చిన సీఎం...:** కరీంనగర్ మాజీ మేయర్ సర్ధార్ రవీందర్ సింగ్ కూతురు పెళ్లికి వచ్చిన, ముఖ్యమంత్రి కేసిఆర్ ఎవరు ఊహించని రీతిలో సర్ధార్‌కు గిఫ్ట్ ఇచ్చారు. రాష్ట్ర సివిల్ సప్లయ్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్‌గా కరీంనగర్ మాజీ మేయర్ రవీందర్ సింగ్‌ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు జారీచేసింది. తనపై నమ్మకం ఉంచి





రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ చైర్మన్‌గా నియమించిన ముఖ్యమంత్రి కేసిఆర్‌కు సర్ధార్ రవీందర్ సింగ్ కృతజ్ఞతలు తెలియజేశారు.

**మంత్రి గంగుల ఇంటికి సీఎం కేసిఆర్...:** కరీంనగర్ క్రిస్టియన్ కాలనీలో ఉన్న తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ఇంటికి వెళ్లారు. ఈ సందర్భంగా గంగుల కుటుంబ సభ్యులు సీఎంకు స్వాగతం పలికారు. గంగుల కుటుంబీకులతో కలసి ముఖ్యమంత్రి తేనేటి విందు స్వీకరించారు. అనంతరం కరీంనగర్ జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి పనులపై ముఖ్యమంత్రి కేసిఆర్, మంత్రితో చర్చించారు. రాజకీయ పరిణామాలు, ఇతర అంశాల గురించి మంత్రిని అడిగి తెలుసుకున్నారు. జిల్లా పర్యటన ముగించుకున్న ముఖ్యమంత్రి, కరీంనగర్ నుంచి హైదరాబాద్ ప్రగతిభవన్‌కు హెలిక్యాప్టర్ ద్వారా తిరుగు పయణమయ్యారు.

# మధ్యాహ్న భోజనం కార్మికుల విల..విల

మొదటి పేజీ తరువాయి...

మెడలో ఉన్న వస్తువులన్నీ అమ్మి, అప్పులు చేసి కిరాణా సామన్లు తెచ్చి విద్యార్థులకు ఏలోటు లేకుండా భోజనం వండి పెడుతున్నారు. ప్రభుత్వం నుంచి 8 నెలలుగా మధ్యాహ్న భోజన కార్మికులకు బిల్లులు రాక గడ్డు పరిస్థితులను ఎదుర్కొంటున్నారు. మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస గౌరవ వేతనం ప్రభుత్వం వెయ్యి రూపాయలు ఇస్తుంది. ఆరు నెలల క్రితం ప్రభుత్వం 3 వేల రూపాయలు జీతం పెంచినా ఇంతవరకు కార్మికులకు అందలేదు. 9, 10వ తరగతి విద్యార్థులకు ఒక్కరికి భోజనం ఖర్చు రూ.9.40 పైసలు, ఒక గుడ్డు రూ.2 రూపాయల 50 పైసలు ప్రభుత్వం ఖర్చు చేస్తుంది. కార్మికులు విద్యార్థులకు దినం తప్పించే దినం గుడ్డు ఇస్తున్నారు. 9, 10 తరగతి విద్యార్థుల బిల్లులు రాలేదని కార్మికులు అంటున్నారు. 600లు విద్యార్థులు ఉన్న స్కూల్లో కార్మికులకు ప్రతినెలా సుమారు లక్ష రూపాయల వరకు ఖర్చు అవుతుంది. 9, 10 విద్యార్థుల భోజనం బిల్లులు సుమారు నాలుగు లక్షల రూపాయల వరకు రావాల్సి ఉందని కార్మికులు ఆవేదన చెందుతున్నారు. రెక్కాడితే గానీ డొక్కాడని మా



బతుకులు బయట కిరాణా షాప్ యజమానులు ఉద్దెర ఇవ్వడం లేదని వాపోతున్నారు. పేద విదానయర్థుల కడుపు నింపుతున్న మమ్మల్ని బిల్లులు విడుదల చేసి ఆదుకోవాలని ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి బిల్లులు వెంటనే మంజూరు చేయాలని వేడుకుంటున్నారు.

# ఘనంగా దివ్యాంగుల వారోత్సవాలు

## దివ్యాంగులకు సౌకర్యాలు కల్పించాలి... జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

దివ్యాంగులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ప్రభుత్వం నుంచి వచ్చే రాయితీలు, సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య అన్నారు. గురువారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో ప్రపంచ దివ్యాంగుల వారోత్సవాల సందర్భంగా జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం, పట్టణ పేదరిక నిర్మూలనసంస్థ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్‌తో కలిసి హాజరైన ఆయన మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతుల, దివ్యాంగుల వారోత్సవాల సందర్భంగా జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం, స్వయంసహాయక సంఘాలలో దివ్యాంగులకు అందుతున్న సేవలు, సౌకర్యాల గురించి ఆయన అధికారులను అడిగి తెలుసుకున్నారు. మానసిక వికలాంగులకు ఫిజియోథెరపీ దీర్ఘకాలిక వ్యాధులను నయం చేయుటకు క్రమం తప్పకుండా ఫిజియోథెరపీ నిర్వహించాలన్నారు. దివ్యాంగులు, మానసిక వికలాంగులకు సదరం సర్టిఫికెట్, వీల్‌చైర్లు, పెన్షన్ సౌకర్యం పంపిణీ చేయడంలో ఎలాంటి సాంకేతిక లోపాలు లేకుండా సిబ్బంది వెంటవెంటనే చర్యలు తీసుకోవాలని అన్నారు. నడవలేని స్థితిలో ఉన్నవారికి ఫిజియోథెరపీ, వైద్యం అందించడంలో నిర్వాహకులు ప్రత్యేక శ్రద్ధ వహించి సేవలందించాలని ఆదేశించారు. మెప్మా ఆధ్వర్యంలో దివ్యాంగుల స్వయం సహాయక గ్రూపులు 44ఏర్పాటు చేసినట్లు అందులో ఎనిమిది నడుస్తున్నట్లు తెలిపారు. మిగిలిన గ్రూపులు ఉత్సాహంగా పనిచేయుటకు అవగాహన, ప్రచారం నిర్వహించాలన్నారు. దివ్యాంగుల సమస్యల పరిష్కారంకోసం ప్రత్యేక గ్రీవెన్స్ ఏర్పాటు చేసి సమస్యల పరిష్కారం చేస్తున్నట్లు ఆయన తెలిపారు. జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో భాగంగా చేపట్టే పల్లెప్రకృతి వనాలు, తెలంగాణ క్రీడా ప్రాంగణాలు, నర్సరీలు తదితర పనుల్లో వారు చేయదగిన పులు కల్పించాలన్నారు. ఈజీఎస్ పనులు చేసిన వారికి చెల్లింపులు వెంటనే చెల్లించాన్నారు. ఈసందర్భంగా వందరోజుల పనుల్లోఎక్కువ పని దినాలు చేసిన దివ్యాంగులను సన్మానించారు. సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ జి.రాంరెడ్డి జిల్లా వెల్ఫేర్ అధికారిని జయంతి, ఏపీడీ నూరుద్దీన్, డీపీఎంలు, వివిధ దివ్యాంగ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## డిసెంబర్ నెలాఖరు వరకు మండలానికి రెండు చొప్పన పాఠశాలల్లో పనులు పూర్తి చేయాలి

**- రాష్ట్ర విద్యా శాఖ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి**

మొదటి పేజీ తరువాయి...



సమీకృత జిల్లా కలెక్టరేట్ వీడియో సమావేశ మందిరం నుంచి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ, అదనపు కలెక్టర్ కుమార్ దీపక్‌తో కలిసి ఈ వీడియో సమావేశంలో పాల్గొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు సిఎం కెసిఆర్ మన ఊరు మన బడి కార్యక్రమాన్ని రూపొందించారని, మొదటి దశలో చేపట్టిన 9123 పాఠవాలల్లో కేవలం కొన్ని మాత్రమే గ్రౌండ్ అయ్యాయని, స్థానిక ఎమ్మెల్యే, ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ నామినేషన్ పద్ధతిలో సదరు పాఠశాల పనులు చేపట్టాలని మంత్రి సూచించారు. ప్రతి మండలతంలో 2 మోడల్ పాఠశాలలను ఎంపిక చేసుకున్నామని, డిసెంబర్ నెలాఖరు వరకు రాష్ట్ర వ్యాప్తంగా 1200 పాఠశాలలను ప్రారంభించేందుకు సన్నద్ధం చేయాలని కలెక్టర్లకు మంత్రి సూచించారు. పాఠశాలల నిర్వహణ కోసం ప్రభుత్వం 130 కోట్లు విడుదల చేసిందని, వాటిని సమర్ధవంతంగా వినియోగిస్తూ పారిశుద్ధ్యం, టాయిలెట్స్ నిర్వహణలో ఇబ్బందులు రాకుండా కలెక్టర్లు పర్యవేక్షించాలని మంత్రి సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో విద్యా శాఖ అధికారి ఈఈ మాధవి, ఈఈ పంచాయతీ రాజ్ మునిరాజ్, ఈఈఆర్అండ్‌బి నర్సింహాచారి, మండల విద్యా శాఖ అధికారులు, సంబంధిత అధికారులున్నారు.



## ఈవీఎం గోదాము భద్రతలో అప్రమత్తంగా ఉండాలి కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు

**ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:**

ఈవీఎం గోదాము భద్రతలో అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అన్నారు. శుక్రవారం హనుమకొండ కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు వరంగల్ కలెక్టర్ డా.గోపితో కలిసి వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్‌లో గల ఈవీఎం గోదామును తనిఖీ చేశారు. తాళం వేసి ఉన్న స్ట్రాంగ్ రూమ్‌ను, సంబంధిత రిజిస్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎన్నికల సమయంలో ఓటింగ్, కౌంటింగ్‌కు ఈవీఎంలు కీలకమైనవవని, ఎలక్షన్ కమీషన్ కూడా ఈవీఎంల భద్రత కోసం దృష్టి సారించిందని అన్నారు. ముందస్తు అనుమతి లేనిదే ఏవరినీ అనుమతించరాదన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో వాసుచంద్ర, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

## స్కూల్ పరిపాలన భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే అరూరి రమేష్

**మామునూర్, ప్రభాతవార్త:**

గ్రేటర్ వరంగల్ 43వ డివిజన్ పరిధిలోని మామునూర్ నాలుగవ బేటాలియన్ లోని కృష్ణవేణి విద్యాసంస్థల సహకారం తో నిర్వహిస్తున్న ఇంగ్లిష్ మీడియం హైస్కూల్లో నూతనంగా ఏర్పాటు చేసిన పరిపాలన భవనాన్ని నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి తో కలిసి తెరాస వరంగల్ జిల్లా అధ్యక్షులు వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ ప్రారంభించారు. ఈ సందర్మంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థకు అధిక ప్రాధాన్యత కల్పిస్తుందని తెలిపారు. కార్పొరేట్ స్థాయిలో బేటాలియన్ లో ఇప్పటికే 2 కోట్లతో గ్రౌండ్ నిర్మాణం చేపట్టిన్నట్లు త్వరలోనే 80 లక్షలతో బిటి రోడ్డు పనులను కూడా చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. బేటాలియన్ అభివృద్ధి అన్ని రకాల పూర్తి సహయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.

# నిండు గర్భిణీ మృతిపై తక్షణమే విచారణ జరపాలి

**- మృతురాలి కుటుంబానికి ప్రభుత్వం న్యాయం చేయాలి**

మంథని - ప్రభాతవార్త

మంథని మాతాశిశు ఆసుపత్రిలో ప్రసూతి సమయంలో వైద్యుల నిర్లక్ష్యంతో మృతిచెందిన నిండు గర్భిణీ తొట్ల మాధవి సంఘటనపైన జిల్లా కలెక్టర్ వెంటనే విచారణ జరిపి భాద్యులైన వారిపైన చర్యలు తీసుకోవాలని మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు డిమాండ్ చేశారు. బుధవారం సాయంత్రం ప్రసూతి కోసం మంథని మాతాశిశు ఆసుపత్రికి మండలంలోని స్వర్ణపల్లి గ్రామం నుండి రాగా ఆసుపత్రి వైద్యులు ఆరపరేషన్ థియేటర్‌లోకి తీసుకెళ్లి ఇంజక్షన్లు వేసిన తరువాత



ఫిట్స్ రాగానే వెంటనే పెద్దపల్లి ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమద్యలో గర్భిణీ మాధవి మృతిచెందినట్లు కుటుంబసభ్యులు తెలిపారని ఆయన అన్నారు. ఈమేరకు గురువారం పోస్టు మార్టం గదివద్ద మృతుల కుటుంబ సభ్యులను ఆయన పరామార్శించి పూర్తివివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ వైద్యులు నిర్లక్ష్యంతోనే నిండు గర్భిణీ మృతి చెందినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సంఘటనపై జిల్లా కలెక్టర్ వెంటనే విచారణ చేపట్టాలని ఆయన కలెక్టర్‌కు లేఖ రాసారు. నిరుపేద కుటుంబానికి చెందిన తొట్ల మాదవి రెండవ కాన్పు కోసం ఇక్కడికి వచ్చింద న్నారు. మృతురాలి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు శశిభూషణ్‌కాచే, పోలు శివ తది తరులు ఉన్నారు.

## సింగరేణి అధికారులకు పొంచి ఉన్న ప్రమాదం

రామగిరి, డిసెంబర్08, ప్రభాతవార్త



మండలంలోని సింగరేణి సంస్థ ఆర్జీ3,ఏపిఎ ఏరియాల కార్యలయంలో విధులు నిర్వహిస్తున్న అధికారులకు ప్రమాదం పొంచి ఉంది. వివరాల్లోకి ఆర్జీ3,ఏపిఎ ఏరియాల కార్యలయంలో విధులు నిర్వహిస్తున్న అధికారులకు నిత్యం వారి సొంత వాహనాల్లో వచ్చి పార్కింగ్ షెడ్, స్థలాల్లో వాహనాలను పార్క్ చేయడం జరుగుతుంది. అయితే పార్కింగ్ స్థలంకు వెళ్ళు దారిలో వృక్షం కొమ్మ గత కొన్ని నెలల క్రితం విరిగిపడింది. ఈ క్రమంలో ఆ కొమ్మను పూర్తి స్థాయిలో తొలగించకపోవడంతో పార్కింగ్ షెడ్‌లకు స్థలంకు వెళ్ళే వివిధ వాహనాలకు ఈ కొమ్మ ఏర్పాడకుండా తగిలేలా ప్రమాదకరంగా ఉంది. దీంతో ఏ అధికారికి వాహనంను పార్కింగ్ చేయడంకు పార్కింగ్ షెడ్, స్థలాల్లోకి వేళ్ళినప్పుడు ఏ ప్రమాదం జరుగునో అనే విధంగా ఈ కొమ్మ కిందకి వెలాడుతూ ఉంది సంబంధిత అధికారులు ఇప్పట్టికైనా ఈ కొమ్మని తొలగింస్తారో చూడాలి మరీ.

## అంగరంగ వైభవంగా 108 హోమాలతో ప్రత్యేక పూజలు

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి పట్టణంలో నూతనంగా నిర్మించిన జ్ఞాన సరస్వతి ఆలయంలో ప్రతిష్ట మహోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించగా 108 హోమగుండాలతో దంపతులు హోమం నిర్వహించారు. వేద పండితులు జగన్నాథం విష్ణువర్ధనాచార్యులు వారి శిష్యులతో 108 హోమగుండాలతో హోమాది కార్యక్రమాలను నిర్వహించి ప్రత్యేక పూజలను చేశారు సహస్ర దీపాలంకరణ నిత్య పూర్ణాహుతి బలిహరణం, తీర్థ ప్రసరణ, వితరణ కార్యక్రమాలను వైభవోపేతంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు అయ్యారు. ఈసందర్భంగా ఆలయ ప్రాంగాణంలో అన్నదానాన్ని నిర్వహించారు. మీనాక్షి మల్టి స్పెషాలిటి ఆసుపత్రి సిబ్బందిహెల్త్‌క్యాంపును నిర్వహించారు ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ భూంరెడ్డి, ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ సతీమణి దీవేన, ఆలయనిర్వహకులు సింహచలం జగన్‌మోహన్‌స్వామి, శ్రీ భాష్యం నవ్యకుమార్ సంబోజి శేఖర్, పుల్యాల లక్ష్మారెడ్డి, గుర్రం ఆనందరెడ్డి, తిప్పర్తి శ్రీనివాస్, తమ్మడి కనకరాజు నాగోతువినోద్‌కుమార్, కునమల్ల దేవానంద్, మొలుమురి రమేష్, కుర్మచలం రత్నాకర్, పలువురు ప్రజా ప్రతినిధులు భక్తులు పాల్గొన్నారు. జ్ఞాన సరస్వతి సేవాధళం సభ్యులు వారి సేవలను అందించారు.

## మంథనిలో బిజెపి శ్రేణుల సంబరాలు

మంథని - ప్రభాతవార్త



గుజరాత్ ఎన్నికల్లో బిజెపి ఘనవిజయం సాధించటం పట్ల గురువారం మంథని పట్టణంలోని అంబేడ్కర్ చౌరస్తాలో బిజెపి శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్బంగా వారు బాణాసంచా కాల్చి, స్వీట్లు పంపిణీ చేశారు. ఇదే విధంగా తెలంగాణలో కూడ బిజెపి ఘనవిజయం సాధిస్తుందని వారు దీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంల మండల పార్టీ అద్యక్షుడు వేలు ్పల రాజు, పట్టణ అధ్యక్షుడు ఎడ్ల సదాశివ్, నాయకులు భోగోజు శ్రీనివాస్, బూడిద రాజు, నాంపల్లి రమేశ్, కొరబోయిన మల్లికార్జున్, బోయిని నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి డ్రాయింగ్ కాంపిటిషన్స్‌లో బాలికలకు పథకాలు

చొప్పదండి ప్రభాతవార్త:



జాతీయ సాథయి రంగోత్సవాలు డ్రాయింగ్ పోటీలలో చొప్పదండి మండల కేంద్రానికి చెందిన జడ్పీహెచ్‌ఎస్ బాలికల పాఠశాల విద్యార్థులు పాల్గొని ప్రతిభ చాటి పలు పథకాలను సాధించారు. గత నెలలో ముంబాయికి చెందిన ఎస్ఏకెవి సంస్థ నిర్వహించిన జాతీయస్థాయ రంగోత్సవాలలో (73) మంది పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. రెండు ప్రత్యేక ప్రశంసమెమోంటోలను, 10 బంగారు పథకాలను, 05 రజత పథకాలను సాధించి వచ్చే నెలలో జరగనున్న అంతర్జాతీయ రంగోత్సవాలకు ఎంపిక అయ్యారు. ఈ సందర్భంగా మంగళవారం మద్యాహ్నం పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన వారి అభినందన సభలో పలువురు పాల్గొని వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మెన్ ఎండివాజిద్ ఆలీ, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వి. రాధరాణి, డ్రాయింగ్ మాస్టర్ దండె శ్రీనివాస్, సి.హెచ్. గోపాల్, ఉపాధ్యాయ బృందం, రుద్ర ప్రభాకర్, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు ముత్తారంకు ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు

ముత్తారం, ప్రభాతవార్త.

నేడు ముత్తారంకు ఎఐసిసి కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు రానున్నారు. కాంగ్రెస్ నాయకురాలు సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా ముత్తారం మండల కేంద్రంలోని కాసర్లగడ్డ బస్టాండ్ వద్ద నిర్వహించనున్న వేడుకల్లో ఆయన పాల్గొంటారని కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం, మండల అధ్యక్షులు దొడ్డ బాలాజీ తెలిపారు. కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.




## ప్రమాదవశాత్తు కాలువలో పడ్డ ఇసుక లారీ

మంథని రూరల్ - ప్రభాతవార్త



మంథని మండలం గద్దల పల్లి గ్రామ శివారులో గురు వారం మద్యాహ్నం ప్రమాదవ శాత్తు ఇసుకలారీ అదుపుతపి ్ప కాలువలో పడింది. అడవి శ్రీరాంపూర్ ఇసుకక్వారీ నుండి వస్తున్న లారీ గద్దలపల్లి శివారులోకి రాగానే అదుపుతప్పి రోడ్డు పక్కన కాలువలో పడింది. కాగా ఈప్రమాదంలో ఎవరికి గాయాలు కాలేదు. ఇసుక లారీ వేగంగా రావటంతోనే ఈ ప్రమాదం జరిగిందని భావిస్తున్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షునిగా కొండేల మారుతి

మంథని - ప్రభాతవార్త



తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షునిగా మంథనికి చెందిన కొండేల మారుతిని నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు చీమ శ్రీనివాస్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్బంగా కొండేల మారుతి మాటా ్లడుతూ తనను తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షునిగా నియమించినందుకు రాష్ట్ర అధ్యక్షుని చీమ శ్రీనివాస్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా తెలంగాణ ఉద్యమకారుల పక్షాన వారికి ప్రభుత్వం నుండి రావల్సిన గుర్తింపు కోసం తాను నిరంతరం కృషిచేస్తానని ఆయన అన్నారు.

## సుందిళ్ల శ్రీలక్ష్మినరసింహస్వామి హుండి లెక్కింపు

రామగిరి, డిసెంబర్08, ప్రభాతవార్త



నేడు మండలంలోని సుందిళ్ల శ్రీలక్ష్మినరసింహస్వామి హుండి లెక్కింపు చేయనున్నట్లు ఆలయ ఏఓ కొండపర్తి రాజ్‌కుమార్ బుధవారం తెలిపారు. వివరాల్లోకి వేళ్ళితే మండలంలోని సుందిళ్ల గ్రామంలోని 900సంవత్సరాల చరిత్ర గల పురాతన పుణ్య క్షేత్రమైన శ్రీలక్ష్మినరసింహస్వామి ఆలయంలోని హుండిని నేడు శుక్రవారం 11గంటలకు సర్పంచ్ దాసరి లక్ష్మి, ఆయల చైర్మెన్, కమీటీ సభ్యుల సంమక్షంలో, టూటౌన్ పోలీస్ వారి బందోబస్తుల మధ్య లెక్కింపు కార్యక్రమంను కొనసాగించనున్నట్లు, ఆసక్తి ఉన్న భక్తులు లెక్కింపు కార్యక్రమంలో పాల్గోన వచ్చని ఏవో కోరారు.

## ఛలో ఢిల్లీ మాదిగల లొల్లిని విజయవంతం చేయండి

**- మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు రాజ్‌కుమార్**

గోదావరిఖని, ప్రభాతవార్త.



ఎస్సీ వర్గీకరణ కోసం డిసెంబర్ 19న చేపట్టే ఛలో ఢిల్లీ మాదిగల లొల్లిని విజయవంతం చేయాలని మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు రాజ్ కుమార్ పిలుపు నిచ్చారు. గోదావరి ఖనిలోని టిబి జికెఎస్ కార్యాలయం ఆవరణలో మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో కార్యక్రమ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ ఎబిసిడి వర్గీకరణ చేపడుతామని అధికారంలోకి రాక ముందు బిజెపి తమ మ్యానిఫెస్టోలో పొందుపరచిందని, ఇప్పటికి ఏళ్లు గడుస్తున్న ఇంత వరకు అమలు పరచలేదని, ఇందులో భాగంగా చేపడుతున్న కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు కొట్టె దుర్గాప్రసాద్, పెరుగ నవీన్, కన్నూరి బాపు, కొండ్ర నాగరాజు, మాటూరి దుర్గయ్య, కుక్క రాజు, మాచర్ల శ్రీనివాస్, జూల అఖిల్, ఈర్ల ప్రేమ్ కుమార్,శ్రీకాంత్ తదితరులున్నారు.

# ముత్యంపేట్ షుగర్ ఫ్యాక్టరీ ఊసే లేదు

కోరుట్ల, ప్రభాతవార్త



జగిత్యాల జిల్లా కేంద్రంలో నిర్వహించిన భారీ బహిరంగ సభలో ముఖ్యమంత్రి కేసీఆర్ ముత్యంపేట్ షుగర్ ఫ్యాక్టరీ ఊసే ఎత్తలేదని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ జువ్వాడి నర్సింగరావు అన్నారు. గురువారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముత్యంపేట్ షుగర్ ఫ్యాక్టరీపై రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు అనేక ఉద్యమాలు చేసి జైలుపాలైనారని, రైతులు ఇంతా పోరాటం చేస్తే షుగర్ ఫ్యాక్టరీ గురించి మాట్లాడకపోవడం అహంకారమన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే బండ లింగాపూర్ గ్రామాన్ని మండలం చేస్తామని అన్నందుకే మండల ప్రకటన చేశారన్నారు. కోరుట్లను రెవెన్యూ డివిజన్గా ప్రకటించినా ఇప్పటికీ ఆర్డీఓ కార్యాలయంలో సిబ్బంది లేరని, డివిజినల్ పోలీసు అధికారి, ఫైర్ స్టేషన్, డివిజన్ కేంద్రానికి ఉండాల్సిన మౌళిక వసతులు ఏవి లేవని, నామమాత్రంగా డివిజన్గా ప్రకటించి చేతులు దులుపు కున్నా రన్నారు. ఇప్పటికే ఆర్టీసీ సంస్థ నష్టంలోఉంటే ముఖ్యమంత్రి సభకు హైదరాబాద్ నుండి బస్సులు తీసుకువచ్చి తరలించడం ఏంటని ప్రశ్నించారు. ఈ కార్యక్ర మంలో కోరుట్ల పట్టణ, మండల, మల్లాపూర్, ఇబ్రహీంపట్నం అధ్యక్షులు తిరుమల గంగాధర్గౌడ్, కొంతం రాజం, పుంద్ర శ్రీనివాస్రెడ్డి, శ్రీకాంత్రెడ్డి, నాయకులు వెంకటేష్గౌడ్, సత్య నారాయణ, సత్యంరావు, వెంకటస్వామి, ఆనంద్, లక్ష్మణ్, రిజ్వాన్ తదితరులు పాల్గొన్నారు.

## అల్లీపూర్ గ్రామస్థుల నిరసన

రాయికల్, ప్రభాతవార్త



జగిత్యాల జిల్లాలో సీయం కేసీఆర్ పర్యటన సందర్భంగా మండలంలోని అల్లీపూర్ గ్రామాన్ని నూతన మండల ఏర్పాటుకై ప్రకటన వెలువడుతుందని ఆశించగా, ముఖ్యమంత్రి గ్రామ ఊసేతెక్కపోవడంతో నిరాశ చెందిన గ్రామ యువత గ్రామంలో భారీ ఎత్తున్న నిరసన కార్యక్రమం చేపట్టి ధర్నా, రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా యువత మాట్లాడుతూ సుమారు 10గ్రామాలు అల్లీపూర్ను మండలంగా చేయాలని తీర్మాణం చేశారని, ప్రజల అభీష్టాన్ని పాలకులు గుర్తించకపోవడం సరికాదన్నారు. ఇప్పటికైనా అల్లీపూర్ గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువజన సంఘాల నాయకులు, యువత పాల్గొన్నారు.

## ఘనంగా దత్త పౌర్ణమి వేడుకలు

### ముగిసిన శ్రీదత్తాత్రేయ పారాయణం

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని శ్రీసాయిబాబా ఆలయంలో శ్రీదత్తా పౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ఈ నెల 1వ తేదిన ప్రారంభమైన శ్రీదత్తాత్రేయ పారాయణం దత్త పౌర్ణమితో ముగిసింఇ. ఆలయంలో పారాయణం దత్తాత్రేయ, సాయిబాబా ఉత్సమూర్తులకు పంచామృతాభిషేకలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ దత్తాత్రేయ పారాయణం పూర్తి చేసిన సుమారు 150మంది భక్తులకు కలశాలు, తీర్థప్రసాదాలు, దత్తాత్రేయ పారాయణ వత్రకల్పం బుక్ను అందజేశారు. వారం రోజుల పాటూ పారాయణాన్ని క్రమ తప్పకుండా నిత్యజీవితంలో కూడా ఆచరిస్తే సకల అభీష్టాలు నెరవేరి, ఆనందంగా ఉంటారని అర్చకులు వినయ్శర్మ తెలిపారు. ఈ వేడుకల్లో కోరుట్ల ఎమె ్మల్యే కల్వకుంట్ల విద్యాసాగర్రావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం భక్తులకు



అన్నదానం ఏర్పాటు చేశారు. సాయిబాబా రథోత్సవాన్ని పట్టణంలోని టీచర్స్ క్లబ్, గడి బురుజు, జవహర్రోడ్, వెంకటేశ్వరస్వామి ఆలయం, గాంధీరోడ్, కార్గిల్ చౌరస్తా, ప్రకాశంరోడ్, ఝాన్సీరోడ్, భీమునిదుబ్బ ప్రాంతంలో ఊరేగించగా, పెద్ద ఎత్తున మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు చిదురాల భూమయ్య, నిర్వాహకులు విద్యాసాగర్, పురుషోత్తమరావు, కోటగిరి నాగభూషణం, పోతని ప్రవీణ్, లక్ష్మయ్య, అర్చకులు రమేష్శర్మ తదితరులు పాల్గొన్నారు.

## రైతులను మోసం చేసిన టీఆర్ఎస్

కోరుట్ల, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్రంలోని రైతులతో పాటూ కోరుట్ల నియోజకవర్గంలోని రైతులను టీఆర్ఎస్ పార్టీ అధినేత, ముఖ్యమంత్రి కేసీఆర్ మోసం చేశారని టీపీసీసీ నాయకులు, మెట్పల్లి జడ్పీటీసీ కాటిపెల్లి శ్రీనివాస్రెడ్డి అన్నారు. పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ టీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో షుగర్ ఫ్యాక్టరీ తెరిపిస్తామని బూటకపు హామీలు రైతులకు ఇచ్చి, జగిత్యాల జిల్లాకు వచ్చిన సీయం కేసీఆర్ షుగర్ ఫ్యాక్టరీపై స్పందించకపోవడం ఆయన నిరంకుశానికి నిలువుటద్దమన్నారు. జిల్లాలో ఉన్న అనేక పెండింగ్ సమస్యలకు పరిష్కారాలు సమాధానాలు చూపకుండానే సీయం వెనుదిరిగారన్నారు. సీయం కేసీఆర్ పర్యటనను ఎక్కడ అడ్డుకుంటామోనని కాంగ్రెస్ నాయకులను ముందస్తుగా అరెస్ట్ చేయడం అప్రజాస్వామికమన్నారు. ఈ అక్రమ అరెస్టలతో, నిర్భందాలతో కాంగ్రెస్ పార్టీ పోరాటాలను ఆపలేరన్నారు. తక్షణమే నిజాం షుగర్ ఫ్యాక్టరీ గురించి ఈ ప్రభుత్వం ఒక కార్యచరణను రూపొందించాలని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ తరుపున డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నాయకులు గడ్డం వెంకటేష్గౌడ్, పోతుగంటి శంకర్గౌడ్, మోహన్రెడ్డి, తుక్కారాం, రాజు, నందు, మహేష్, రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

## సత్తాచాటిన వాణి సెంకడరీ స్కూల్

### కలెక్టర్ చేతుల మీదుగా బహుమతులు

రామగిరి, డిసెంబర్08, ప్రభాతవార్త



50వ, రాష్ట్రీయ బాల వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహణలో భాగంగా జిల్లా స్థాయిలో జరిగిన పోటీల్లో మండలంలోని సెంటీనరీకాలనీలో గల వాణి సెంకడరీ స్కూల్లోని విద్యార్థులు, అలాగే దూసి కౌండిన్య ఉపాధ్యాయుడు ప్రతిభకనబర్చి వాణి సెంకడరీ స్కూల్ సత్తాను చాటారు. వివరాల్లోకి వెళ్ళితే వాణి స్కూల్లోని పదోతరగతి విద్యార్థిని టి.హిరణ్మయి 5,6,7 తేదిల్లో ఎన్టిపిసి జెడ్పిహెచ్లో జరిగిన (వైజ్ఞానిక) క్విజ్ పోటీల్లో ప్రథమ స్థానం, అలాగే టి.అక్షయ సైన్స్సెమినార్లో జిల్లా ద్వితీయ స్థానం, ఎనిమిదవ తరగతి విద్యార్థులు మనస్విని, సాక్షితలు సైన్స్ ఎగ్జిబిషన్లో మూడవ స్థానాలు గెలుపొందారు. అదే విధంగా ఉపాధ్యాయుల విభాగంలో పాఠశాల్లోని ఫిజికల్ ఉపాధ్యాయుడు జిల్లా ప్రథమ స్థానంను సాధించి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. ఈక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ చేతుల మీదుగా విద్యార్థులు, ఉపాధ్యాయుడు బహుమతితో పాటు అభినందనలు అందుకున్నారని పాఠశాల ప్రధానోపాద్యాయులు ఎంఏ ఖయ్యూం గురువారం తెలిపారు. అదే విధంగా ట్రినిటి పాఠశాలల వ్యవస్థాపకులు దాసరి మనోహర్ రెడ్డి, విద్యాసంస్థల చైర్మెన్ దాసరి ప్రశాంత్ రెడ్డిలు విధ్యార్థులను, ఉపాధ్యాయున్ని ప్రత్యేకంగా అభినందించారు.




## నవవధువు పెళ్లికి సహాయం

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



మేడిపల్లి మండలంలోని వల్లంపల్లి గ్రామంలోని నిరుపేద కుటుంబానికి చెందిన నవవధువు నవ్యశ్రీ పెళ్లికి పట్టణంలోని అలయన్స్ క్లబ్ కోరుట్ల వాగ్దేవి మహిళా క్లబ్ ఆధ్వర్యంలో పసుపు, కుంకుమ, పుస్తె, మట్టెలు, గాజులు, చీర, గృహ అవసర స్టీల్ సామాగ్రితో పాటూ బీరువాను గురువారం అందజేశారు. మానవత దృక్పథంతో అలయన్స్ క్లబ్ కోరుట్ల మహిళా క్లబ్ ప్రతినిధులు ముందుకు వచ్చి విరాళాల సహాయంతో నవ్యశ్రీ పెళ్లి సహాయం చేయడం అభినందనీయమని క్లబ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ అలై కటుకం రాజేంద్రప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు కటుకం కళ్యాణి, క్లబ్ నిర్వాహకులు కైలాస మంజుల, సంధ్య, సురేఖ, దేవిశ్రీ, నీరజ, నరేందర్, నాగేశ్వర్రావు, ప్రదీప్, రాజశేఖర్, ధరందీప్, అరవింద్లు పాల్గొన్నారు.

## నవ్యశ్రీ పెళ్లికి ఆర్థికసాయం

కోరుట్ల (మేడిపల్లి), ప్రభాతవార్త



మేడిపల్లి మండలంలోని వల్లంపల్లి గ్రామానికి చెందిన కుంట పద్మకు ఇద్దరు కుమార్తెలు కాగా చిన్న వయస్సులో తండ్రి చనిపోయారు. అప్పటి నుండి కూలీ పని చేస్తూ పిల్లలను పోషిస్తుండగా, ఒక కూతరు నవ్యశ్రీ పెళ్లి కుదురగా, దాతలు సహకరించాలని వేడుకున్నారు. స్పందించిన కేడీసీసీ డైరెక్టర్ రమేష్రెడ్డి తనవంతు సహాయంగా రూ. 5వేలను ఆర్తికసాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మేడిపల్లి డైరెక్టర్ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదభీమా పథకాలతో ప్రతి కుటుంబానికి ఆసరా

### - కెడిసిసి బ్యాంకు జిఎం ఉషశ్రీ

మంథని రూరల్ - ప్రభాతవార్త



ప్రమాదభీమా పథకాలతో ప్రతి కుటుంబానికి ఆర్థికంగా ఆసరా లభిస్తుందని కెడిసిసి బ్యాంకు జీఎం ఉషశ్రీ అన్నారు. మంథని మండలం సూరయ్యపల్లి గ్రామానికి చెందినన ఆకుల కమల మరణించగా ఆమె పేరిట ప్రధానమంత్రి భీమా యోజన పథకం బ్యాంకులో ఉండటంతో గురువారం ఆమె కుటుంబసభ్యులకు ఆమె రూ. 2లక్షల చెక్కును అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సహాకార బ్యాంకులో సేవింగ్ ఖాతా ఉన్న ప్రతి ఒక్కరు ప్రధానమంత్రి భీమా యోజన. జీవన జ్యోతి పథకాలతో ఇన్సురెన్సా తీసుకుంటే వారందరికి భీమా వర్తిస్తుందన్నారు. ఈ ప్రమాదభీమా పథకాలతో ప్రతి కుటుంబానికి విపత్కర పరిస్థితుల్లో కొంత ఆర్థికంగా ఉపయోగపడుతుందన్నారు. కావున ప్రతి ఖాతాదారుడు ప్రమాదభీమా యోజన పథకానికి రూ. 342 జీవనజ్యోతి పథకానికి రూ. 20 చెల్లిస్తే సహాజన మరణానికి రూ. 2లక్షలు, ప్రమాదవశాత్తు మరణానికి రూ. 4లక్షలు బీమా పొందవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, కెడిసిసి బ్యాంకు మేనేజర్ దుమ్మని లక్ష్మణ్, డైరక్టర్ ఆకుల రాజబాపు, సిఇవో మామిడాల అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జగిత్యాల వార్త

# ప్రతి ప్రభుత్వ పథకం ప్రైవేటు సంస్థలతోనే ఒప్పందాలు

**జగిత్యాల నియోజకవర్గ అభివృద్ధిపై మాట్లాడకపోవడం బాధాకరం**
**సిఎం కెసిఆర్‌పై మండిపడ్డ బిజెపి నాయకులు**

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*



రాష్ట్రంలో ప్రవేశపెడుతున్న ప్రతి పథకం ప్రైవేటు సంస్థల చేతుల్లోనే ఉంటున్నాయని జగిత్యాల బిజెపి నాయకులు సిఎం కెసిఆర్‌పై మండి పడ్డారు.జగిత్యాల జిల్లా కేంద్రంలో ప్రెస్‌క్లబ్‌లో బిజెపి జగిత్యాల నియోజకవర్గ కన్వీనర్ చిలుకమర్రి మధన్‌మోహన్,పన్నాల తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన పత్రికా సమావేశంలో మధన్‌మోహన్ మాట్లాడుతూ నిన్నటి బహిరంగ సభలో ముఖ్యమంత్రి కెసిఆర్ అబ ద్దాలు మాట్లాడుతూ,మాటల మూటలతో బిజెపిపై అవాక్కులు చవ్వాక్కులు పేల్చడం తనలో మొదలైన ఓటమి భయానికి నిదర్శ నమని, బిజెపి ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తున్నారని తమ ప్రభుత్వం ధరణి లాంటి ప్రతిష్టాత్మక ప్రాజెక్టుని ప్రైవేటు సంస్థల చేతిలో పెట్టడం,వారధి లాంటి ప్రైవేట్ సంస్థల చేతిలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగాల లానియామక ప్రక్రియను పెట్టడం దేనికి నిదర్శనం అని పేర్కొన్నారు. ఆకాంక్షలను పట్టించుకో కపోవడం దారుణం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ బిజెపి అధ్యక్షుడు వీరబత్తిని అనిల్‌కుమార్, జగిత్యాల పట్టణ ప్రధాన కార్యదర్శి ఆముద రాజు,కొక్కు గణేష్, జుంబర్తి దివాకర్, తిరుపురం సాయికృష్ణ, నాయకులు వెంకటరెడ్డి, కాసారపు శ్రీనివాస్, సతీష్‌గౌడ్, అర్బన్ మండల శాఖ అధ్యక్షుడు రామ్‌రెడ్డి, వేముల కర్ణాకర్‌రెడ్డి, కొట్టాల మోహ న్‌రెడ్డి, సిరికొండ రాజు,కాయితి శంకర్, వెంకట రాజం, తరాల మహేష్, సుద్దాల విజయ్, ముద్దం రాములు, బొద్దుల గజేందర్, నారాయణ, వినయ్‌కుమార్, చందోళి హరికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## కాకతీయ స్కూల్ విద్యార్థినికి బంగారు పతకం

*కరీంనగర్ ఎడ్యుకేషన్,ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్ర సబ్ జూనియర్ అథ్లెటిక్ ఛాంపియన్షిప్ అండర్ 12 విభాగంలో కాకతీయ స్మార్ట్ కిడ్స్ పాఠశాల విద్యార్థిని సమీరా బేగం 600 మీటర్ల పరుగు పందెంలో బంగారు పథకాన్ని సాధించిందని కరస్పాండెంట్ గున్నాల క్రాంతి కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.గురువారం నగరంలో కాకతీయ స్కూల్‌లో గోల్డ్ మెడల్ సాధించిన సమీరా బేగంను కరస్పాండెంట్ క్రాంతి కుమార్,అధ్యాపక బృందం అభినందించారు.స్పోర్ట్స్ , గేమ్స్ అండర్-12 విభాగంలో పాల్గొన్న,మొదటి సంవత్సరంలోనే బంగారు పతకం సాధించడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు.విద్యార్థులందరూ చదువు,గేమ్స్‌లపై కూడా సాధన చేయాలని సూచించారు.స్పోర్ట్స్ కోటలో ప్రభుత్వ కొలువు సాధించవచ్చుని తెలియజేశారు.

## కాంగ్రెస్ నాయకుల ముందస్తు అరెస్ట్

*కరీంనగర్ క్రైం,ప్రభాతవార్త:*



ముఖ్యమంత్రి కేసిఆర్ కరీంనగర్ జిల్లా కేంద్రంలో పర్యటన నేపథ్యంలో,జిల్లా కాంగ్రెస్ నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టులు చేశారు.గురువారం కరీంనగర్‌లో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డితో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులను అరెస్టు చేసి టూటౌన్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు.సీఎం పర్యటన సందర్భంగా కాంగ్రెస్ నాయకులను అరెస్టు చేయడాన్ని నరేందర్ రెడ్డి ఖండించారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ కేసిఆర్ గతంలో ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవలన్నారు.రైతులు,ప్రజా సమస్యలపై నిరసన వ్యక్తం చేశ్తామనే ఉద్దేశ్యంతోనే పోలీసులు అరెస్టు చేసినట్లు పేర్కొన్నారు.అరెస్టు అయిన వారిలో లింగపల్లి బాబు,సయ్యద్ అఖిల్,శ్రీనివాస్ రెడ్డి,రమేష్, భాస్కర్, కాంతయ్య,తదితరులు ఉన్నట్లు ఆయన వెల్లడించారు.

## ఉపాధ్యాయుల బదిలీ పదోన్నతులు చేపట్టాలని సిఎం కెసిఆర్‌కు వినతి

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*



విద్యాశాఖ- ప్రభుత్వ, పంచాయతీ రాజ్, కెజిబివి, మోడల్ స్కూల్స్ ఉపాధ్యా యుల బదిలీలు-పదోన్న తులు చేపట్టాలని జగిత్యా లకు వచ్చిన సిఎం కెసిఆర్ పిఆర్‌టియు టిఎస్ జిల్లా అధ్యక్షులు యాల్ల అమర్నాథ్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి బోయిన పల్లి ఆనందరావులు వినతిప్రతం అందజేశారు.గత నాలుగు సంవత్సరాలుగా ప్రభుత్వ,పంచాయతీరాజ్ ఉపాధ్యాయులకు బదిలీలు, లేవని, గత 7 సంవత్సరాల నుండి పదోన్నతులు లేవని,ప్రమోషన్లు లేకపో వడం వలన ప్రభుత్వ,జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యనభ్యసించుచున్న నిరుపేద విద్యార్థులకు నాణ్యమైన విద్యాభోదన జరగడం లేదని భావిస్తున్నామని,బదిలీలు లేకపోవడం వలన సుదూర ప్రాంతాలలో పనిచేస్తున్న ఉపాద్యాయులు ఇబ్బందులను ఎదుర్కొంటు న్నారని, దయతలచి మేనేజ్మెంట్లు వారీగా ప్రభుత్వ,పంచాయతీరాజ్, కెజిబివి, మోడల్ స్కూల్ ఉపాద్యాయుల బదిలీలు చేపట్టాలని, పదోన్నతులను కూడా చేపట్టి మా సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రం ద్వారా సిఎం కెసిఆర్‌ను కోరారు.

## ఆన్లైన్ సెంటర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

*జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :*



జగిత్యాల పట్టణ తహశీల్ చౌరస్తాలో దళితబంధు పథకం ద్వారా మంజూరైన విశ్వేశ్వర ఆన్లైన్ సర్వీసెస్,ఫోటో అండ్ వీడియోగ్రఫీ సెంటర్‌ను గురువారం ప్రారంభించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్,జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్,మున్సిపల్ చైర్‌పర్సన్ భోగ శ్రావణిప్రవీణ్.ఈ కార్యక్రమంలో ప్యాక్స్ చైర్మన్ మహిపాల్‌రెడ్డి,మండల రైతుబంధు సమితి కన్వీనర్ నక్కల రవీంధర్‌రెడ్డి,పట్టణ విద్యార్థి విభాగం అధ్యక్షులు యంఏ అరిఫ్, సర్పంచ్ తిరుపతి, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగులకు సౌకర్యార్థం గ్రంథాలయ సమయం పొడిగించాలని ఎంపీఓ విన్నపం

*రామగిరి, డిసెంబర్08, ప్రభాతవార్త*




మండలంలోని వివిధ ప్రభావిత గ్రామాలకు చెందిన నిరుద్యోగులకు, సింగరేణి కార్మికుల పిల్లలు యువతి,యువకులు గ్రూప్ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న నిరుద్యోగ అభ్యర్థుల సౌకర్యార్థం రాణి రుద్రమదేవి క్రీడా ప్రాగణంలోని గ్రంథాలయం సమయంను పొడిగించాలని రామగిరి మండల పంచాయితీ అధికారి కాటం భాస్కర్ ఆర్జీ3జీయం తన్నీరు వెంకటేశ్వర రావుకి గురువారం విన్నవించారు. వివరాల్లోకి వేళ్ళితే రామగిరి మండలంలో వివిధ ప్రభావిత గ్రామాలకు చెందిన నిరుద్యోగులకు, సింగరేణి కార్మికుల పిల్లలు యువతి,యువకులు ఎక్కువగా ఉన్నదని, ఈ క్రమంలో నిరుద్యోగులు వివిధ పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్నారని. అయితే తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ (టిఎస్‌పిఎస్‌సి) నుంచి విడుదల చేసిన గ్రూప్4 పోస్టులకి అభ్యర్థుల పెద్దఎత్తున్న నిరుద్యోగులు అస్తకితో ప్రిపేర్ అయితున్నారని, అదే విధంగా గ్రూప్2 726పోస్టులు కూడా ప్రభుత్వం త్వరలో విడుదల చేయడం జరుగుతుందని తెలుస్తోందని. ఈ క్రమంలో నిరుద్యోగా అభ్యర్థులందరూ ఒకే చోట ఏకాగ్రతతో చుదువుకోవడంకు అనువుగా రాణి రుద్రమదేవి క్రీడా ప్రాగణంలోని గ్రంథాలయం ఉంటుందని వారి సౌకర్యార్థం ఉదయం 8గంటల నుంచి సాయంత్రం 8గంటల వరకు తెరిచి ఉంచేలా సమయంను పొడిగించాలని అందుకు సంబంధిత అధికారులకు సూచించాలని విన్నవించారు. ఈ క్రమంలో జీయం టీవీ రావు స్పదింస్తూ సంబంధిత అధికారులతో చర్చించి వారు చదువుకునే విధంగా అనువుగా ఉండే విధంగా ప్రయత్నింస్తామని హామీ ఇచ్చారని ఎంపీఓ తెలిపారు.

## లింగ సమానత్వ అవగాహన పోస్టర్ ఆవిష్కరణ

*జగిత్యాల,ప్రభాతవార్త :*



జిల్లా ఎస్పీ సింధూ శర్మ ఆదేశాల మేరకు జాతీయ లింగ సమానత్వ అవగాహన కార్యక్రమంలో భాగంగా “మహిళా భద్రత విభాగం” తెలంగాణ పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఈనెల 23 వరకు లింగ సమానత్వ అవగాహన కార్యక్రమం నిర్వహించనున్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా షీటీమ్, ఎఎచ్‌టియు లతో కలిసి,లింగ సమానత్వ(జెండర్ ఈక్వాలిటీ) పోస్టర్‌ను షీటిం ఇంచార్జి ఇన్స్పెక్టర్ నాగేశ్వరరావు,రిలీజ్ చేశారు.ఈ సందర్భంగా షీటిం ఇంచార్జి ఇన్స్పెక్టర్ నాగేశ్వరరావు మాట్లాడుతూ జిల్లా పరిధిలోని పోలీసులు,మానవ అక్రమ రవాణావిభాగం,షీటీం పోలీసులు,జిల్లాలోని వివిధ పాఠశాలలు,కళాశాలలో లింగ సమానత్వంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది అని,మానవ అక్రమ రవాణా అరికట్టడం,ఆపదలో మహిళలు బాలికలు పోలీసులు పోలీసులను ఎలా ఆశ్రయించాలి..?బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాలు,బాల కార్మిక వ్యవస్థ,సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించడం జరుగుతుంది అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో షీటిం ఇన్స్పెక్టర్ నాగేశ్వరరావు,షీటిం ఎస్సై వెంకటేశ్వర్లు,సభ్యులు పాల్గొన్నారు.

## ఓటు హక్కు నమోదు అందరి బాధ్యత-ఆర్డిఓ వీర బ్రహ్మయ్య

*రామగిరి, డిసెంబర్08, ప్రభాతవార్త*



18ఏళ్లు నిండిన యువతియువకులు ప్రతి ఒక్కరు ఓటు హక్కును నమోదు చేసుకోవడం అందరి బాధ్యతని మంథని ఆర్డిఓ వీర బ్రహ్మయ్య గురువారం అన్నారు. వివరాల్లోకి వేళ్ళి ఎలక్షన్ కమీషనర్ ఆదేశాలతో మంథని నియోకవర్గంలోని ప్రతి మండలంలోని గ్రామాల్లోని బిఎల్‌ఓలు ఆధ్వర్యంలో 18ఏళ్లు నిండిన ప్రతివారి నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్నారని అన్నారు. ఇందులో భాగంగా మండలంలోని కల్వచర్ల గ్రామంలో బిఎల్‌ఓలు ఆధ్వర్యంలో నమోదు కార్యక్రమంను మంథని ఆర్డిఓ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన వచ్చిన దరఖాస్తులను పరిశీలించి దరఖాస్తు దారులతో మాట్లాడారు. అదే విధంగా ఎలక్షన్ కమీషనర్ ఆదేశాలు ఓటు హక్కు నమోదుకు నేటి చివరి రోజని అన్నారు. అదే విధంగా ఆయా గ్రామాల్లో మృతి చెందిన వారి పేర్లను గుర్తించి వారి పేర్లను తొలగించాలని, అదే విధంగా ఇతర ప్రదేశాల్లో ఉంటున్న వాళ్ళు అక్కడ ఓటు హక్కు నమోదు చేసుకున్నారో లేదో, గుర్తించిన తర్వాతే ప్రస్తుత గ్రామంలోని ఓటర్ లిస్టు నుంచి పేరును తొలగించాలని సూచించారు. ఆయన వేంట ఉప సర్పంచ్ వేము కనుకయ్య, మాజీ జెడ్పిటీసీ గంట వెంకటరమణ రెడ్డి, బిఎల్‌ఓలు, తదితరులున్నారు.

మెటుపల్లి వార్త

# వైజ్ఞానిక ప్రదర్శన పోటీల్లో యూనివర్సల్ విద్యార్థుల ప్రతిభ

పాలకుర్తి, ప్రభాతవార్త.

ఎన్టీపీసీ జడ్పిహెచ్ఎస్‌లో జరిగిన జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో పాలకుర్తి మండలం యూనివర్సల్ ఐఐటి ఫౌండేషన్ విద్యార్థులు పలు అంశాల్లో ఉత్తమ ప్రతిభను కనబరిచి పథకాలను సాధించారు. ఆరోగ్యం, పరిశుభ్రత అనే అంశంపై పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థి అల్మాజ్ మొదటి బహుమతి సాధించి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. అలాగే సమాచారం, కమ్యూనికేషన్ అనే అంశంపై అదే పాఠశాలకు చెందిన కె.అనిల్ రెండవ బహుమతి సాధించాడు. రవాణా మరియు ఆవిష్కరణలు అనే అంశంపై 7వ తరగతికి చెందిన టి.విజయ్ మూడవ స్థానంలో నిలిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. ఒకే పాఠశాలకు చెందిన



ముగ్గురు విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచి పాఠశాలకు గుర్తింపును తీసుకు రావడం పట్ల పాఠశాల కరస్పాండెంట్ ఎండి.ఇస్మాయిల్ సంతోషం వ్యక్తం చేశారు. తమ పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం పట్ల ఉపాధ్యాయులు కూడా విద్యార్థులను అభినందించారు. వీరిని ఆదర్శంగా తీసుకొని పాఠశాలకు చెందిన విద్యార్థులు రాబోయే పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరచాలని పాఠశాల కరస్పాండెంట్ ఇస్మాయిల్ ఆశా భావం వ్యక్తం చేశారు.

## ఓదెలలో 4 లక్షల సిసి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండల కేంద్రంలో గడిగొప్పుల స్వామి ఇంటి నుండి రామడుగు భూమయ్య ఇంటి వరకు 2 లక్షలు, బోడకుంటి లక్ష్మయ్య ఇంటి నుండి బోడకుంటి మొండయ్య ఇంటి వరకు 2 లక్షలు సిసి రోడ్డు నిర్మాణ పనులకు గురువారం సర్పంచ్ ఆకుల ఉదయదేవి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గ్రామంలో ప్రజల మౌళిక వసతుల కొరకు మరిన్ని అభివృద్ధి పనులు చేపడతామని వారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, ఉప సర్పంచ్ తీర్థాల కుమార్, కన్వీనర్ కె. సతీష్, వార్డు సభ్యులు క్యాతం వెంకన్న, తీగల సదానందం, మీనుగు సంతోష్, నాయకులు వంగ రాయమల్లు, పందేన నరసింగం, భోగే సదయ్య, మాజీ ఉప సర్పంచ్ రాచర్ల రాజేశం, బుద్దే రామస్వామి, బక్కయ్య తదితరులు పాల్గొన్నారు.

## గుజరాత్ ప్రజలకు బిజెపిపైనే విశ్వాసం

తిమ్మాపూర్, ప్రభాత వార్త:



స్పష్టమైన మెజార్టీతో బిజెపిని గెలిపించిన గుజరాత్ ప్రజలకు బిజెపి అంటేనే విశ్వాసమని ఎన్నికల ఫలితాలలో నిరూపించారని తిమ్మాపూర్ మండల బిజెపి అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి పేర్కొన్నారు. గుజరాత్ ఎన్నికల్లో బిజెపి గెలుపొందిన సందర్భంగా తిమ్మాపూర్ మండల కేంద్రంలో గురువారం బిజెపి కార్యకర్తలు టపాసులు పేల్చి, మిఠాయిలు పంచి పెట్టి సంబరాలు జరుపుకున్నారు. గత 30 ఏళ్ళుగా బిజెపికి అధికారంను కట్టబెట్టుతున్న ప్రజలకు ధన్యవాదములు తెలిపారు. సుస్థిరమైన పాలన బిజెపికే సాధ్యమని అన్నారు. మండల ప్రధాన కార్యదర్శి కిన్నెర అనిల్, కిసాన్ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి వేల్పుల రవీందర్ యాదవ్, గవ్వ సత్యంరెడ్డి, బిజెవైఎం అధ్యక్షులు గడ్డం అరుణ్, రేగుల శ్రీనివాస్, గంకిడి కార్తీక్, నిక్షిత్, గంకిడి వంశీరెడ్డి, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## సిఎం కేసీఆర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే రసమయి

తిమ్మాపూర్, ప్రభాత వార్త:



గురువారం కరీంనగర్ పర్యటనకు విచ్చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్ హెలిపాడ్ వద్దకు రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మన్, మానకొండూరు ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ సాదరంగా ఆహ్వానించి పూష్పగుచ్ఛం అందజేసి ఘన స్వాగతం పలికారు.

## ఎల్ఓసిని అందజేసిన గెల్లు శ్రీనివాస్ యాదవ్

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక గ్రామానికి చెందిన మహామ్మద్ రజియా భర్త కుదన్ హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో అనారోగ్యంతో బాధపడుతుండగా వారి తదుపరి చికిత్స కొరకు మంత్రి హరీష్ సహకారంతో 1,50,000 రూపాయల ఎల్ఓసి ని జమ్మికుంటలోని టిఆర్ఎస్ పార్టీ క్యాంప్ కార్యాలయంలో వారి కుటుంబ సభ్యులకు హుజురాబాద్ నియోజకవర్గ టిఆర్ఎస్ పార్టీ ఇంచార్జీ గెల్లు శ్రీనివాస్ యాదవ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మున్సిపల్ వైస్ చైర్మన్ దేశిని స్వప్న కోటి, టిఆర్ఎస్ పార్టీ యూత్ నాయకులు గుల్లి రమేష్‌లు పాల్గొన్నారు.

## ప్రత్యేక ఓటరు నమోదులో స్వీకరించిన దరఖాస్తుల పరిశీలన

ప్రభాతవార్త, ఇల్లందకుంట :



ఎలక్షన్ కమీషన్ ఆదేశాల మేరకు నవంబర్ 26,27 అలాగే డిసెంబర్ 3,4వ తేదీలలో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని ఇందులో భాగంగా నూతనంగా ఓటు హక్కు(ఫామ్6) కొరకై దరఖాస్తు చేసుకున్న వారు 344, ఓటుహక్కు తొలగించుకొనుట (ఫామ్7) కొరకై దరఖాస్తు చేసుకున్న వారు 708, అలాగే ఓటుహక్కులో సవరణలు (ఫామ్8) అనగా నియోజకవర్గము, చిరునామా, సెల్ నెంబర్ తదితర మార్పుల కొరకు దరఖాస్తు చేసుకున్న వారు 9 మంది ఉన్నారని మండల తహసీల్దార్ టి.మాధవి ఒక ప్రకటన ద్వారా తెలిపారు. వారి దరఖాస్తులను నిశితంగా పరిశీలించి దరఖాస్తు ఆధారంగా వారికి ఓటరు కార్డులను మంజూరు చేస్తామని తెలియజేశారు.

## బిసి వెల్ఫేర్ అధికారిపై చర్యలు తీసుకోవాలని వినతి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



బిసి వెల్ఫేర్ అధికారిపై చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ వి.లక్ష్మి నారాయణకు ఎన్ఎస్ యుఐ నాయకులు వినతి పత్రాన్ని గురువారం సమ ర్పించారు. బిసి స్టడీ సెంటర్‌లో గ్రూప్ 2, 4 కోచింగ్ తీసుకుంటున్న విద్యా ర్థులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బిసి వెల్ఫేర్ అధికారి రంగారెడ్డిపై చర్యలు తీసుకోవాలని ఈ వినతి పత్రం ద్వారా రాష్ట్ర ఎన్ఎస్‌యుఐ ఉపాధ్యక్షులు బొంకూరి అవినాష్ విజ్ఞప్తి చేశారు. వినతి అందజేసిన వారిపై నాయకులు దొడ్డుపల్లి జగదీష్, పెనుగొండ బ్రయ్, బొంకూరి పవన్ కుమార్, రాకేష్, సూరజ్, సుమన్, సతీష్, రంజిత్, శ్రీకాంత్ తదితరులున్నారు.

## మల్లన్నపల్లిలో నూతన రేషన్‌షాప్ ప్రారంభోత్సవం

ప్రభాతవార్త, ఇల్లందకుంట :





ఇల్లందకుంట మండలంలోని మల్లన్నపల్లి గ్రామంలో గురువారం నూతనంగా జారీ చేసిన రేషన్‌షాప్‌ను గ్రామ సర్పంచ్ పసునూటి మానస మహేందర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ తమ గ్రామానికి రేషన్‌షాప్‌ను జారీ చేయడం పట్ల సంతృప్తిని వ్యక్త పరుస్తూ గ్రామ ప్రజలు రేషన్ సరుకులను ఇక మీదట తమ గ్రామంలోనే తీసుకునే వెసలు బాటును అందించినందుకు టీఆర్ఎస్ ప్రభుత్వానికి కేసిఆర్‌కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పసునూటి మానస మహేందర్‌తో పాటు ఉప సర్పంచ్ మోహన్‌రెడ్డి, వార్డు సభ్యులు గంధం రవీందర్, కలాల జైపాల్, బుద్దార్థి లత, ఏనుగు స్వప్న, ఇల్లందకుంట మండల డీలర్స్ అసోసియేషన్ అధ్యక్షులు మద్దూరి సదానందం, ఇతర డీలర్లు, పంచాయితీ కార్యదర్శి సుద్దాల నరేష్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## గుజరాత్ ఎన్నికల్లో గెలుపుతో బిజెపి శ్రేణులు సంబరాలు

### బిజెపి 7వ సారీ గుజరాత్‌లో ప్రభుత్వం ఏర్పాటు చేస్తుంది బిజెపి జిల్లా అధ్యక్షుడు కృష్ణారెడ్డి

కరీంనగర్ భగత్‌నగర్, ప్రభాతవార్త:



గుజరాత్ రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి పార్టీ ఘన విజయం సాధించడం సంతోషంగా ఉందని, కరీంనగర్ జిల్లా బిజెపి అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. గురువారం నగరంలోని తెలంగాణ చౌక్‌లో బిజెపి శ్రేణులు విజయోత్సవ ర్యాలీ నిర్వహించి, సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ గుజరాత్‌లో 7వ సారీ బిజెపి పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందన్నారు. బిజెపిపై నమ్మకం ఉంచి అధికారం కట్టబెట్టిన గుజరాత్ ప్రజలకు ఆయన ధన్యవాదలు తెలియజేశారు. గుజరాత్‌లో ఓట్లు కొల్లగొట్టడానికి ప్రతిపక్షాలు ప్రకటించిన హామీలను ప్రజలు నమ్మలేదని అన్నారు. దేశ ప్రజలందరికి గుజరాత్ రాష్ట్ర ఓటర్లు ఆదర్శంగా నిలిచారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రాంగోపాల్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, జిల్లా అధికార ప్రతినిధులు కళ్యాణ్ చంద్ర, స్వామీ, సుధాకర్, కటకం లోకేష్, రవి, బండ రమణ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# శిక్షణ అభ్యర్థులందరూ ఉద్యోగాలు సాధించాలి

### -ఎస్ఓటూ జీయం

రామగిరి, డిసెంబర్07, ప్రభాతవార్త



మండలంలోని సింగరేణి సంస్థ ఆర్జీ3,ఏపిఎలు సామాజికసేవలో భాగంగా ఉచితంగా ఇస్తున్న శరీర దారుధ్య శిక్షణను సద్వినియోగం చేసుకున్న పోలీస్ సబ్ఇన్స్పెక్టర్, కానిస్టేబుల్స్ అభ్యర్థులందరూ ఉద్యోగాలు సాధించాలని బుధవారం ఆర్జీ3 ఎస్ఓటూ జీయం గుంజపడిగే రఘుపతి ఆంకాక్షించారు. వివరాల్లోకి వేళ్ళితే రామగిరి మండలంలోని సింగరేణి సంస్థ ఆర్జీ3,ఏపిఎల ఏరియాల సేవా సంస్థ ఆధ్వర్యంలో రాణిరుద్రమ దేవి క్రీడా ప్రాగంణంలో పోలీస్ ఉద్యోగాలను శిక్షణ పొందుతున్న అభ్యర్థులతో శిక్షణ ముగింపు కార్యక్రమం ఏర్పాటు చేయ్యగా ఆయన ముఖ్య అథితిగా హాజరై మాట్లాడారు. ఆర్జీ3,ఏపిఎల ఏరియాల సేవా సంస్థ ఆధ్వర్యంలో నిరుద్యోగులు క్రమశిక్షణతో శరీర దారుధ్య పరీక్షలకు ఉచితంగా ఇస్తున్న శిక్షణకు హాజరైనా సద్వినియోగం చేసుకోవడం ఆనందంగా ఉన్నదని అన్నారు. శిక్షణ తీసుకున్న ప్రతి అభ్యర్థి ఉద్యోగం సాధించాలని. నేటి నుంచి రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతం పోలీస్ సబ్ఇన్స్పెక్టర్, కానిస్టేబుల్స్ రిక్రూట్ మెంట్లో భాగంగా చేప్పట్టే ఫిజికల్ టేస్టుల్లో విజయం సాధించాలన్నారు. అనంత రం రాత పరీక్షలకు అభ్య ర్థులకు ఉచితంగా పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీబీజికేఎస్ నాయకుడు దేవ శ్రీనివాస్, అధికారుల సంఘం అధ్యక్షులు మచ్చ్యగిరి నరేందర్, బానోత్తు కర్ణ నాయక్, శ్రీనివాసులు, విలాస్ శ్రీనివాస్ పోద్దార్, మారుతి, తదిత రులున్నారు.

## సెస్ డైరెక్టర్ పోటీకి పెరుగుతున్న ఆశావాహులు

చందుర్తి, ప్రభాతవార్త :

చందుర్తి సెస్ డైరెక్టర్ స్థానానికి కాంగ్రెస్ పార్టీ మద్దతుతో పోటీ చేసేందుకు ఆశావాహులు పెరుగుతున్నారు. స్వతంత్ర అభ్యర్థిగా మాజీ సెస్ చైర్మన్ అల్లాడి రమేష్ పోటీ చేసేందుకు ఇప్పటికే గ్రామ గ్రామాన ప్రచారాన్ని నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ మద్దతుతో మాజీ సింగిల్విండో చైర్మన్ ముస్కు ముకుందరెడ్డి, సింగిల్విండో డైరెక్టర్ ముస్కు అజయ్‌రెడ్డి, నాయకులు పులి సత్యం, బొజ్జ మల్లేశం, ఏగోలపు శ్రీనివాస్, అంచ శ్రీహరిరెడ్డి తదితరులు పోటీ పడుతున్నారు. ఒకటి రెండు రోజుల్లో కార్యకర్తల సమావేశాన్ని ఏర్పాటు చేసి అభ్యర్థిని ప్రకటించేందుకు అధిష్టానం సిద్ధమవుతుంది.

### సిఎం బహిరంగ సభకు వెళ్ళిన తిమ్మాపూర్

## మండల టిఆర్ఎస్ నాయకులు

తిమ్మాపూర్, ప్రభాత వార్త:



తిమ్మాపూర్ మండల కేంద్రానికి చెందిన టిఆర్ఎస్ నాయకులు జగిత్యాల జిల్లాలో జరిగిన భారీ బహిరంగ సభకు పెద్ద ఎత్తున మండల టిఆర్ఎస్ నాయకులు తరలి వెళ్ళారు. సభకు వెళ్ళిన నాయకుల్లో టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు దుండ్ర రాజయ్య, ఎమ్మెల్యే కార్యాలయ ఇంచార్జి నాయిని వెంకట రెడ్డి, పాశం అశోక్ రెడ్డి, సర్పంచ్ మేడి అంజయ్య, ఉప సర్పంచ్ పొన్నం అనిల్ గౌడ్, నాయకులు వెళ్ళారు.

## వాలీబాల్ టోర్నమెంట్‌లో మహిళ డిగ్రీ కళాశాల విద్యార్థినీల ప్రతిభ

కరీంనగర్ ఎడ్యుకేషన్,ప్రభాతవార్త:



కళాశాల స్థాయి ఇంటర్ కాలేజియేట్ వాలీబాల్ టోర్నమెంట్ పోటీల్లో ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాల టీం విజేతగా నిలిచిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీలక్ష్మీ తెలిపారు.బుధవారం నగరంలోని ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన వాలీబాల్ టోర్నమెంట్‌లో,మొత్తం 13 కళాశాలల విద్యార్థినీలు పాల్గొన్నట్లు,వెల్లడించారు.విద్యార్థినీలు క్రీడాల పట్ల ఆసక్తిని పెంపొందించుకోవలని అన్నారు.ఈ పోటీల్లో కరీంనగర్ ప్రభుత్వ మహిళ డిగ్రీ కాలేజి విజేతగా,టిఎస్‌డబ్ల్యూఆర్‌డిసి సిరిసిల్ల రన్నరప్‌గా నిలిచిందని వెల్లడించారు.రెండు కళాశాల విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేసినట్లు తెలిపారు.

## డిజిటల్ లావాదేవిలపై అవగహన

రామగిరి, డిసెంబర్07, ప్రభాతవార్త

మండలంలోని కల్వచర్ల గ్రామంలోని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ క్రాంతి కుమార్ బ్యాంకులోని ఖాతాదారులకు డిజిటల్



లావాదేవిలపై అవగహణను బుధవారం కల్పించారు. వివరాల్లోకి వేళ్ళితే కల్వచర్ల గ్రామా పంచాయితీ కార్యయలం ఆవరణలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ గ్రామంలోని ప్రజలకు డిజిటల్ లావాదీవిల్లో భాగంగా బ్యాంకులో తీసుకున్న రుణాల చెల్లింపులు, బ్యాంకులు కల్పింస్తున్న వివిధ రుణాలపై, ప్రధాన మంత్రి జీవణన భీమా, సురక్ష భీమా, వివిద రకాల ఇన్స్ రెన్స్ పథకాలపై, బ్యాంకుల్లో డిజిటల్ చెల్లింపులపై, ఏటీఎంల వడకంపై తదితర అంశాలపై అవగహనలో కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కనుకయ్య, మాజీ జెడ్పిటీసీ గంట వెంకటరమణరెడ్డి, బోల్లవరం భాస్కర్‌రావు, బ్యాంకు సిబ్బంది తదితరులున్నారు.

## అభిమాన నాయకుడిని కలిసి శుభాకాంక్షలు తెలిపిన నాని

ముస్తాబాద్, ప్రభాతవార్త :



పోతుగల్ గ్రామ నివాసి నాని తన అభిమాన నాయకుడు హరిత ప్రేమికుడు ఎంపీ జోగినిపల్లి సంతోష్ రావు జన్మదినం సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఓ ప్రైవేటు కార్యక్రమంలో పాల్గొనడానికి సిద్దిపేటకు వచ్చిన సంతోష్‌రావును ప్రత్యేకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలపడం చాలా సంతోషంగా ఉందని వారు మా యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారని ఈ సందర్భంగా నాని తెలిపారు.

## వివిధ నాయకుల మందస్తు అరెస్టు

రామగిరి, డిసెంబర్07, ప్రభాతవార్త

మండలంలోని వివిధ రాజకీయా నాయకులను రామగిరి పోలీసుల బుధవారం ఉదయం ముందస్తుగా అరెస్టు చేసి మధ్యాహ్నాం విడిచిపెట్టారు. వివరాల్లోకి వేళ్ళితే బుధవారం జగిత్యాలో సీఎం కేసీఆర్ పర్యటన సందర్భంగా అడ్డుకుంటారనే సమాచారంతో ముందస్తుగా అరెస్టు చేసి మధ్యాహ్నాం విడిచిపెట్టారు. ఈ సందర్భంగా రామగిరి బీజేపీ సీనియర్ నాయకులు మూల్మురి శ్రీనివాస్ మాట్లాడుతూ దేశంలోనే పరిపాలనలో మొదటి స్థానం అంటున్న సీఎం వివిధ రాజకీయా నాయకులను ఎక్కడిక్కడా ఇలా ముందస్తు అరెస్టులు చేయించి పర్యటించడం ఏంటని ఆయన ప్రశ్నించారు. అరెస్టు అయిన వారిలో సింగరేణి కార్మిక సంఘం ఐఎఫ్‌టీయూ నాయకుడు ఆకుల వెంకన్న, వివిధ రాజకీయా నాయకులు భూమేష్, రాజు, బిఎస్‌పి మంథని ఇంచార్జీ జనగామ రవికుమార్, గట్టయ్య, తదితరులున్నారు.




## అయ్యప్ప ఆలయంలో తహసీల్దార్ అంబటి రజిత ప్రత్యేక పూజలు

చొప్పదండి ప్రభాతవార్త:



పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర, మణికంఠ ఆలయంలో తహసీల్దార్ అంబటి రజిత ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అభిషేకాలు ఆలయ పూజారి చరణాచార్యులు ఆద్వర్యంలో నిర్వహించగా తహసీల్దార్ రజిత అభిషేకాలు చేశారు.ఆలయంలో తహసీల్దార్ అంబటిరజిత ఆలయ కమిటి సన్మానించి సత్కరించారు. అనంతరం అయ్యప్పస్వాములకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలోఅయ్యప్ప ఆలయ శాశ్వత గౌరవ అద్యక్షులు గొల్లపల్లిశ్రావణ్‌కుమార్, వేంసాని రవీందర్ యాదవ్, చైర్మెన్ పోరండ్ల భాస్కర్, ఎస్వీజేసి కళాశాలల డైరెక్టర్ సింహచలం హరికృష్ణ, మాజీ చైర్మెన్ పొన్నం రాజేష్, అట్ట సత్యనారాయణ, పెరుమాండ్ల గంగయ్య, పిట్టల మల్లేశం, పిట్టల సత్యం పాల్గోన్నారు.

## జ్ఞాన సరస్వతిఆలయంలో ప్రతిష్ట మహోత్సవాలు

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి పట్టణంలోని నూతనంగా నిర్మించిన జ్ఞాన సరస్వతి ఆలయంలో బుధవారం ఆలయ ప్రతిష్ట మహోత్సవాలు సాంప్రదాయ బద్ధంగా అంగరంగ వైభవంగా నిర్వహించారు. వేద పండితులు జగన్నాథ జగన్నాథం విష్ణువర్ధనాచార్యులు వారి బృందంతో ఆలయంలో ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వసేనానిధి, అగ్నిప్రతిష్ట, సర్వ దేవతా ఆహ్వానం, దీక్షా స్వీకారం, మహాదీపస్థాపన కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. హోమాలను ఏర్పాటు చేసి మంత్రోచ్చారణ చేసి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి నిర్వహకులు అర్చకులు భక్తులు పాల్గోన్నారు. జ్ఞాన సరస్వతి సేవాధళం సభ్యులు వారి సేవలను అందించారు. కరీంనగర్ నగరంలోని మీనాక్షి ఆసుపత్రి యాజమాన్యం ఉచిత వైద్య శిభిరాన్ని ఏర్పాటు చేశారు.

## మృతురాలి కుటుంబానికి సర్పంచ్ ఆర్థిక సహాయం

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండల కేంద్రానికి చెందిన వోరెం ఈశ్వరమ్మ బుధవారం అనారోగ్యంతో మృతి చెందగా సమాచారం అందుకున్న గ్రామ సర్పంచ్ నీల కుమార స్వామి దహన సంస్కార ఖర్చులకు మూడు వేలు మృతురాలి కుటుంబ సభ్యులకు అందించి పరామర్శించి ప్రగాఢ సాను భూతి తెలిపారు.

# అయ్యప్ప ఆలయ నిర్మాణ స్థలం కేటాయింపుకు మంత్రి కొప్పుల హామీ



**వెల్గటూర్,ప్రభాతవార్త :** వెల్గటూర్ మండల కేంద్రంలో అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణానికి స్థలం కేటాయిస్తున్నట్లు రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ పేర్కొన్నారు. ఈనెల 18వ తేదినా వెల్గటూర్ మండల కేంద్రానికి చెందిన పెద్ది శ్రీనివాస్ (గురు స్వామి) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పడి పూజ కార్యక్రమానికి హాజరు కావాలని కోరుతూ గురువారం అయ్యప్ప స్వామి మలాధారణ ధరించిన స్వాములు కరీంనగర్‌లోని క్యాంపు కార్యాలయంలో మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ సందర్భంగా స్వాములు వెల్గటూర్ మండల కేంద్రంలో అయ్యప్ప స్వామి ఆలయానికి స్థలం కేటాయించాలని మంత్రి కోరారు. స్పందించిన మంత్రి కొప్పుల ఈశ్వర్ కోటిలింగాల రోడ్డు ప్రక్కన ఉన్న ప్రభుత్వ భూమిని కేటాయిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా స్వాములు మంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తిప్పర్తి చంద్రమౌళి స్వామి, సిరంగి సంతోష్‌కుమార్ స్వామి, సంకోజి నరేష్ స్వామి, పెద్దూరి భరత్ స్వామి ,మూగల సత్యంస్వామి, బోడకుంటి రమేష్‌స్వామి, పులి లక్ష్మణ్‌స్వామి, బుర్ర సాయి స్వామి ఉన్నారు.

# ధాన్యం సేకరణకు సంబంధించిన కమీషన్ డబ్బులు రూ.11.28 కోట్ల చెక్కుల పంపిణీ

## వార్త కథనానికి స్పందన

- చెక్కులను పీఏసీఎస్, ఐకెపి, మార్కెట్ కమిటీల ఖాతాలోల వెంటనే జమ చేయాలి

- జిల్లా అదనపు కలెక్టర్ ఎన్.ఖీమ్యా నాయక్



**సిరిసిల్ల, ప్రభాతవార్త :** రాజన్న సిరిసిల్ల జిల్లాలో 2021-22 ఆర్థిక సంవత్సరం వానాకాలం, యాసంగి సీజన్లో కొనుగోలు కేంద్రాల్లో రైతుల వద్ద నుంచి ధాన్యం సేకరణకు సంబంధించిన రూ.11 కోట్ల 28 లక్షల కమీషన్ చెక్కులను ఐకెపి, మెప్మా, ఫ్యాక్స్, ఏఎంసి, సహకార అధికారులకు అందజేసినట్లు జిల్లా అదనపు కలెక్టర్ ఎన్.ఖీమ్యానాయక్ తెలిపారు. ఈ చెక్కులను పీఏసిఎస్, ఐకెపి, మార్కెట్ కమిటీల ఖాతాల్లో వెంటనే జమ చేయాలని అధికారులను ఆదేశించారు. వానాకాలం (ఖరీఫ్), యాసంగి(రబీ) 2021-2022 సీజన్‌కు చెందిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలకు ఇవ్వాల్సిన సొసైటీ కమిషన్ వానాకాలం 2021-22కి చెందిన (పిఎసిఎస్-4, 16,82,532, ఐకెపి-1,36,21,578, డిసిఎంఎస్-16,11,491, ఎంఎసి-4,61,086, మెప్మా-6,76,491) 5 కోట్ల 80 లక్షలు మరియు యాసంగి 2021-22కి చెందిన (పిఏసిఎస్-4, 10,17,578, ఐకెపి-1,05,62, 740, డిసిఎంఎస్-18, 14,532, ఎంఏసి-6,22,279, మెప్మా-7, 80, 455) 5 కోట్ల 48 లోల రూపాయలు మొత్తం 11 కోట్ల 28 లక్షలు ఖీమ్యా నాయక్, జిల్లా అదనపు కలెక్టర్, రాజన్న సిరిసిల్ల చేతుల మీదుగా కొనుగోలు కేంద్ర సంబంధిత అధికారులకు గురువారం కలెక్టరేట్‌నందు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల అధికారి ఎస్.జితేందర్‌రెడ్డి, జిల్లా మేనేజర్ డి.హరికృష్ణ, పౌరసరఫరాల సంస్థ ఏపీవో పాపారావు పాల్గొన్నారు.

# సమిష్టి కృషితోనే సభ విజయవంతం

- బహిరంగ సభ విజయవంతానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు

- జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** సమిష్టి కృషితోనే సిఎం కెసిఆర్ బహిరంగ సభ విజయవంతమైందని ఈ సభ విజయవంతానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతాభి వందనాలని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ అన్నారు. గురువారం జగిత్యాల ప్రెస్‌క్లబ్‌లో జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంత, మున్సిపల్ చైర్‌పర్సన్ భోగ శ్రావణిలతో కలిసి ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ జగిత్యాల జిల్లాను ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి కెసిఆర్ ఇదే దిశలో జగిత్యాల అభివృద్ధిపై దృష్టి సారించారన్నారు. జిల్లాలోని ప్రభుత్వ కార్యాలయాలు అన్ని ఒకచోట ఉంచేలా కలెక్టరేట్ భవన సముదాయం నిర్మించడంతో పాటు ప్రారంభోత్సవానికి రావడం శుభపరిణామమన్నారు. అలాగే ప్రతి పౌరుడు తమ ప్రాంతం అభివృద్ధి కావాలని అలాగే ఒక మెడికల్ కళాశాల కావాలని కోరుకుంటారని అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం జగిత్యాలకు మెడికల్ కళాశాలను మంజూరు చేసి భవన నిర్మాణ భూమిపూజ చేయడంతోనే ఈ ప్రాంత అభివృద్ధి ఏ స్థాయిలో ఉంటుందో అర్థం చేసుకోవాలన్నారు. ఇక ముఖ్యమంత్రి బహిరంగ సభ కోసం అందరూ అహర్నిశలు కష్టపడ్డారని అందరి సమిష్టి కృషితోనే ఊహించని రీతిలో జనం తరలివచ్చిందన్నారు. ఊహించని ప్రజా సమూహంతో రోడ్లన్నీ ప్రజలతో కిక్కిరిసిపోయాయని ఇది అన్ని ప్రాంతాల్లో చర్చనీయాంశమైందన్నారు. ఒక కెసిఆర్ సభాస్థలానికి వస్తుంటే రోడ్ల మీద ఉన్న జనం బొటనవేలు చూపిస్తూ కేసిఆర్ ముందుకు సాగిపో మేము వస్తున్నామన్న సందేశాన్ని ఇచ్చారన్నారు. కేసిఆర్ సభ నభూతో న భవిష్యత్ అన్న రీతిలో సాగిందని ఇది చరిత్రలో నిలిచిపోతుందన్నారు .ప్రదానంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుతో రాష్ట్రంలో జరిగిన అభివృద్ధిని గుర్తించిన ప్రజలు, జిల్లాలో జరిగిన అభివృద్ధి పనులే జనాన్ని సభకు తరలివచ్చేలా చేశాయని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అన్నారు. ఈ సభ సక్సెస్ చేయడంలో నావెంట ఉండి సభ విజయవంతం కావడానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి, వారం రోజుల ముందుగానే మీడియా ఇచ్చిన ప్రతి ఒక్క కవరేజ్ సభ సక్సెస్‌కు తోడ్పాటు నిచ్చిందని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ వసంత మాట్లాడుతూ కెసిఆర్ సభ నిర్వహణకు ముందే ప్రణాళిక ప్రకారంగా అందరి ఆలోచనలను పంచుకొని చేసిన కృషితోనే సభ సక్సెస్ అయ్యిందని అన్నారు. సభ విజయవంతం చేయడంలో కృషిచేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు చెప్పారు. అనంతరం మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రావణి మాట్లాడుతూ జగిత్యాలలో సిఎం కెసిఆర్ సభ జరగడం అదృష్టమని, ముఖ్యమంత్రి కెసిఆర్ పాలనలోనే అభివృద్ధి కనిపిస్తోందని, అమోఘమైన సంక్షేమం జరుగుతోందని అన్నారు. సభ సక్సెస్‌కు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఎఎంసి చైర్మన్ మహిపాల్ రెడ్డి, నక్కల రవీంధర్‌రెడ్డి, బాల ముకుందమ్ తోపాటు పలువురు ఉన్నారు.

# బిజెపి విజయోత్సవ సంబరాలు



**జగిత్యాల,ప్రభాతవార్త :** గుజరాతీలో వరుసగా ఏడవసారి భారతీయ జనతా పార్టీ విజయం సాధించడం పట్ల జగిత్యాల పట్టణ శాఖ ఆధ్వర్యంలో తహశీల్ చౌరస్తా వద్ద ఘనంగా విజయోత్సవాలు నిర్వహించడం జరిగింది. ప్రజాస్వామ్య విజయానికి ఇది నిదర్శనం అని ముందు ముందు కాలంలో తెలంగాణలో కూడా ఇదే రకమైన ఫలితాలు రానున్నాయని జగిత్యాల పట్టణ శాఖ అధ్యక్షుడు వీరబత్తిని అనిల్‌కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రాగిల సత్యనారాయణ, అసెంబ్లీ కన్వీనర్ చిలకమర్రి మదన్మోహన్, జిల్లా నాయకులు పన్నాల తిరుపతిరెడ్డి, జగిత్యాల పట్టణ ప్రధాన కార్యదర్శి ఆముదరాజు, కొక్కు గణేష్, జుంబర్తి దివాకర్, తిరుపురం సాయికృష్ణ, నాయకులు వెంకటరెడ్డి, కాసారపు శ్రీనివాస్, సతీష్‌గౌడ్, అర్బన్ మండల శాఖ అధ్యక్షుడు రామ్‌రెడ్డి, సిరికొండ రాజు, కాయితి శంకర్, వెంకటరాజం, తరాల మహేష్, సుద్దాల విజయ్, ముద్దం రాములు, బొద్దుల గజేంధర్, నారాయణ, వినయ్‌కుమార్, చందోళి హరికిరణ్ పాల్గొన్నారు.

# నగరంలో జంక్షన్ హైలాండ్స్ సుందరీకరిస్తున్నాం

- మేయర్ సునీల్ రావు



**కరీంనగర్,ప్రభాతవార్త:** కరీంనగర్ నగరపాలక సంస్థ నూతనంగా 13 జంక్షన్ల హైలాండ్ లను సుందరీకరించేందుకు, శ్రీకారం చుట్టిందని మేయర్ యాదగిరి సునీల్ రావు అన్నారు. గురువారం కరీంనగర్ లోని మాత శిశు హాస్పిటల్ సమీపంలో, 10 లక్షలతో నిర్మించిన హైలాండ్‌ను మేయర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ సునీల్ రావు మాట్లాడుతూ మంత్రి గంగుల కమలాకర్, ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ వినోద్ కుమార్ ఆదేశాల మేరకు, నగరంలో అన్ని జంక్షన్ల హైలాండ్‌లను అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. రాబోయే మూడు నెలల్లో, అన్ని హైలాండ్‌లను సుంధరీకరిస్తామన్నారు. కరీంనగర్ ప్రజలు ఆశించిన మేరకు నగరాన్ని అభివృద్ధి చేస్తూ, నగర రూపురేఖలు మారుస్తామని తెలిపారు. నగరంలోని అన్ని హైలాండ్ జంక్షన్ల అభివృద్ధికి దాదాపు 10 కోట్ల రూపాయలను కేటాయించి అభివృద్ధి చేస్తున్నట్లు ప్రకటించారు. ప్రజలు రోడ్ల పైకి వస్తే మంచి ఆహ్లాదకర వాతవారణం కనిపించేలా, హైలాండ్స్‌ను నిర్మిస్తున్నామని పేర్కొన్నారు. నగర వ్యాప్తంగా అన్ని డివిజన్లలో అందమైన రోడ్లు, డ్రైనేజీలు నిర్మించడంతో పాటు పార్కులు, గ్రేవీయార్డులను కూడా అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్లు మేచినేని వనజ అశోక్ రావు, సరిపల్లి ప్రసాద్, చాడగొండ బుచ్చిరెడ్డి, నేతికుంట యాదయ్య, కమీషనర్ సేవా ఇస్లావత్, ఎస్ ఈ నాగేశ్వరరావు, ఈఈ కిష్టప్ప, డీఈ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ చైర్మన్‌గా రవీందర్ సింగ్‌ను నియమిస్తూ ఉత్తర్వులు



**కరీంనగర్ భగత్‌నగర్,ప్రభాతవార్త:** రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్‌గా కరీంనగర్ మాజీ మేయర్ రవీందర్ సింగ్‌ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు జారీచేసింది. తెలంగాణ ఉద్యమంలో రవీందర్ సింగ్ కీలక పాత్ర పోషించారు. గతంలో కరీంనగర్ నగరపాలక సంస్థ మేయర్‌గా రవీందర్ సింగ్ పని చేశారు. ప్రస్తుతం నగరపాలక సంస్థలో కార్పొరేటర్‌గా ఆయన కొనసాగుతున్నారు. తనపై నమ్మకం ఉంచి రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ చైర్మన్‌గా నియమించిన ముఖ్యమంత్రి కేసిఆర్‌కు సర్దార్ రవీందర్ సింగ్ కృతజ్ఞతలు తెలియజేశారు.

# 15న జరిగే బహిరంగ సభను విజయవంతం చేయండి

- 5వ విడత ప్రజా సంగ్రామ యాత్రకు బీజేవైఎం శ్రేణులు తరలిరావాలి

- బోయినపల్లి ప్రవీణ్ రావు

**కరీంనగర్,ప్రభాతవార్త:** ఐదవ విడత ప్రజా సంగ్రామ యాత్రకు బీజేవైఎం శ్రేణులు భారీగా తరలిరావాలని, బిజెపి కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు పిలుపునిచ్చారు. గురువారం కరీంనగర్ ఎంపి కార్యలయంలో బీజేవైఎం ముఖ్య నేతల సమావేశం ఆయన నిర్వహించారు. అనంతరం ప్రవీణ్ రావు మాట్లాడుతూ బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు బండి సంజయ్ కుమార్ చేపట్టిన పాదయాత్ర, ఐదో విడత ప్రజా సంగ్రామ యాత్ర ఈ నెల 15వ తేదీన కరీంనగర్‌కు చేరుకుంటుందని అన్నారు. కరీంనగర్‌లోని ఎస్ఆర్ఆర్ కళాశాల మైదానంలో మధ్యాహ్నం రెండు గంటలకు భారీ బహిరంగ సభ ఉంటుందని, ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బిజెపి జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా హాజరవుతారని పేర్కొన్నారు. ఈ సభకు విజయవంతం చేయడానికి, ప్రతి ఒక్కరు సమిష్టిగా కృషి చేయాలని అన్నారు. బైంసాం నుంచి కరీంనగర్ వరకు చేపట్టిన ఐదో విడత ప్రజా సంగ్రామ యాత్ర త్వరలో కరీంనగర్ పార్లమెంట్ పరిధి, జిల్లాలోకి ప్రవేశిస్తునందున యాత్రను జిల్లాలో విజయవంతం చేయాలని తెలిపారు. నిరంకుశ, అవినీతి కుటుంబ పాలనపై బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ కుమార్ సమర శంఖం పూరించారని అన్నారు. కెసిఆర్ ప్రభుత్వ అసమర్థ పాలన, అమలుకు నోచుకోలేని హామీలతో తెలంగాణ ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారని విమర్శించారు. రాబోయే ఎన్నికల్లో టిఆర్ఎస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పడానికి, ప్రజలను చైతన్య పరచడానికి ప్రజాసంగ్రామ యాత్ర చేపట్టినట్లు వెల్లడించారు. యువకులు స్వచ్ఛందంగా యాత్రలో భాగస్వామ్యం అయ్యే విధంగా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణలో బిజెపి ప్రత్యాయ రాజకీయ శక్తిగా అవతరించిందనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం కరీంనగర్ అసెంబ్లీ కన్వీనర్ జిల్లా కార్యదర్శి ధీరజ్, బీజేవైఎం ఉపాధ్యక్షుడు సంపత్, సోషల్ మీడియా ఇంచార్జ్ శ్రీనివాస్, జోన్ అధ్యక్షుడు అశోక్, ప్రశాంత్, హరి, ప్రధాన కార్యదర్శులు వంశీ, ఆర్ శ్యామ్, సాగర్, సాగర్, నాయకులు పాల్గొన్నారు.



# కేవలం ఓట్ల కోసమే దళితులా ?

**- సింగరేణి ఎన్నికల్లో దళితుల సత్తా చూపిస్తాం**
**- సింగరేణి ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కొంకటి**

*గోదావరిఖని, ప్రభాతవార్త.*

ప్రభుత్వాలు మారుతున్న, పాలకులు మారుతున్న దళిత సామాజిక వర్గానికి సముచిత స్థానం లభించడం లేదని, కేవలం ఓట్ల కేసమే దళితులున్నట్లు పాలకులు భావిస్తున్నారని సింగరేణి ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కొంకటి శ్రీనివాస్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం దళితులకు ఆర్థికాభివృద్ధిలో ప్రాధాన్యత ఇస్తుందని, అందుకు సిఎం కెసిఆర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాజకీయంగా ప్రాధాన్యత ఇవ్వకపోవడం బాధాకరమని పేర్కొన్నారు. ప్రధానంగా సింగరేణి ట్రేడ్ యూనియన్‌లో అగ్ర కులాలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని, అధికార, అనధికార రాజకీయ పార్టీలు, యూనియ న్‌లలో దళితులకు ఎలాంటి ప్రాధాన్యత గల పదవులు లేకపోవడం విచారకరమని, ఎన్నికల సమయంలో దళితులను ఓటు బ్యాంక్‌గా చూస్తున్నారే తప్పా రాజకీయంగా ప్రాధాన్యత ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణలోని 13 నియోజక వర్గాల్లో విస్తరించున్న కోల్ బెల్ట్ ప్రాంతాల్లో అత్యధికంగా దళితులున్నారని, వారి ఆకాంక్షలకు అనుగుణంగా ఏ ఒక్క పార్టీ దళితులకు ఉన్నత పదవులు ఇవ్వకపోవడం సిగ్గుచేటని, దళిత కుటుంబాలపై అమితమైన ప్రేమను చూపిస్తున్న పార్టీల అగ్ర నాయకులు పార్టీ, యూనియన్‌లలో ఉన్నత పదవులు ఎందుకు ఇవ్వలేకపోతున్నారని ప్రశ్నించారు. నామమాత్రంగా ఉన్న అగ్రకులాల నాయ కత్వంలో జీవిత కాలం దళితులు ఊడిగం చేయాల్సిందేనా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా దళితులకు ఉన్నత పదవులు ఇవ్వకపోతే రానున్న రోజుల్లో దళితుల ఆగ్రహ జ్వాలలకు గురి కావాల్సి ఉంటుందని, రానున్న సింగరేణి ఎన్నికల్లో దళితుల సత్తా చూపిస్తామని పేర్కొన్నారు.

## 12 టన్నుల కెపాసిటీ గల ఎస్కార్ట్ క్రేన్‌ను ప్రారంభించిన జీఎం

*గోదావరిఖని, ప్రభాతవార్త.*



సింగరేణి ఆర్జీ 1 ఏరియా వర్క్‌షాప్‌లో సుమారు 20లక్షల రూపాయల వ్యయంతో కొనుగోలు చేసిన 12 టన్నుల కెపాసిటీ గల ఎస్కార్ట్ క్రేన్‌ను జీఎం కల్వల నారాయణ బుధవారం పూజా కార్యక్రమం నిర్వహించి ప్రారంభించారు. ఏరియా వర్క్‌షాప్‌లోని పని స్థలాల్లో బరువులను ఎత్తేందుకు, భారీ యంత్రాలను తరలించేందుకు సులువుగా ఉండేందుకు ఈ క్రేన్‌ను కొనుగోలు చేయడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో టిబిజికెఎస్ ఆర్జీ 1 ఉపాధ్యక్షులు గండ్ర దామోదర్ రావు, ఏరియా ఇంజనీర్ జగన్మోహన్ రావు, ఏరియా వర్క్ షాప్ డిజిఎం ఎం.మదన్ మోహన్, ఎస్ఈ జితేందర్ సింగ్, డేవిడ్, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ జె.మల్లేష్, ఇతర అధికారులున్నారు.

## పదోన్నతిపై వెళ్తున్న అధికారికి సన్మానం

*గోదావరిఖని, ప్రభాతవార్త.*



సింగరేణి ఆర్జీ 1లో డిజిఎం క్వాలిటీగా విధులు నిర్వహించిన అబ్దుల్ సలీం ఎస్ఓటూజిఎం ఆర్జీ 2 ఏరియాకు పదోన్నతితో కూడిన బదిలీపై వెళ్తున్న సందర్భంగా స్థానిక జిఎం కార్యాలయంలో బుధవారం సన్మాన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా జిఎం కల్వల నారాయణ పదోన్నతిపై వెళ్తున్న అబ్దుల్ సలీంకు శాలువా కప్పి, సన్మానించి, రిలీవింగ్ లెటర్‌ను అందించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటూజిఎం రాంమోహన్, ఏరియా ఇంజనీర్ జగన్మోహన్ రావు, ఎజిఎం ఫైనాన్స్ రామక్రిష్ణ, 11 గ్రూప్ ఏజంట్ చిలుక శ్రీనివాస్, డిజిఎం పర్సనల్ సిహెచ్.లక్ష్మినారాయణ, ఓసిపి 5 ప్రాజెక్ట్ ఆఫీసర్ కె.చంద్రశేఖర్, డిజిఎం క్వాలిటీ అమరేందర్ రెడ్డి, డిజిఎం సవిల్ నవీన్, ఏరియా వర్క్‌షాప్ మదన్ మోహన్, ఆడిట్ అధికారి రాజం, డిజిఎం ఐఇడి ఆంజనేయులు, సర్వే అధికారి పి.ప్రభాకర్, ఎస్టేట్ మెనేజర్ బాలసుబ్రహ్మణ్యం, పర్చేస్ అధికారి శ్రీనివాస్, ఫారెస్ట్ అధికారి అభిలాష్ తదితరులున్నారు.

## జిఎంను సన్మానించిన ఎస్టేట్ డిపార్ట్‌మెంట్ అధికారులు

*గోదావరిఖని, ప్రభాతవార్త.*



సింగరేణి ఆర్జీ 1 జిఎంగ కల్వల నారాయణ బాధ్యతలు చేపట్టి మూడు సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ఏరియా ఎస్టేట్ విభాగం అధికారులు బుధవారం పూలబొకే అందజేసి, శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్టేట్ మెనేజర్ బాలసుబ్రహ్మణ్యం, అడిషనల్ మెనేజర్ సాంబశివ రావు, జూనియర్ అసిస్టెంట్ అనిత, సిబ్బంది ఉన్నారు.

## పోచమ్మ తల్లి దేవాలయానికి భూమి పూజ

*జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:*

జమ్మికుంట మండలంలోని మాచినపల్లి గ్రామంలో బుధవారం పోచమ్మ తల్లి దేవాలయానికి పోచమ్మ తల్లి దేవాలయ నిర్మాణ కమిటీ ఆధ్వర్యంలో భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల తల్లిదండ్రులతో ముఖాముఖీ

*యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.*




యైటింక్లయిన్‌కాలనీలోని సింగరేణి పాఠశాలలో 10వ తరగతి విద్యార్థుల తల్లిదండ్రులతో బుధవారం ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథిగా ఆర్జీ 2 డివైజిఎం, అధికార ప్రతినిధి, పాఠశాల కరస్పాండెంట్ జి.రాజేంద్ర ప్రసాద్ హాజరై తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, విద్యార్థులకు తగు సూచనలు చేశారు. పరీక్షలకు ఏవిధంగా సన్నద్ధమవ్వాలి, ఇప్పుడున్న సమయాన్ని సద్వినియోగం చేసుకొని విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేందుకు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సలహాలు ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జె.పురుషోత్తం, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పోతనకాలనీ అభివృద్ధికై ఎల్లవేళలా పాటు పడతాం

*యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.*



పోతనకాలనీలో అభివృద్ధికై ఎల్లవేళలా పాటు పడతామని టిబిజికెఎస్ ఆర్జీ 2 ఉపాధ్యక్షులు అయిలి శ్రీనివాస్ అన్నారు. బుధవారం ఆర్జీ 2 డిజిఎం సివిల్‌తో కలిసి ఆయన ఆయా ఏరియాలను సందర్శించారు. ఈ సందర్భంగా అయిలి శ్రీనివాస్ మాట్లాడుతూ సోమవారం సంత జరుగే మార్కెట్, పోతనకాలనీవాసులకు స్వచ్ఛమైన తాగునీటికి ఆర్ఓ ప్లాంట్ ఏర్పాటు కోసం, కమ్యూనిటీ హాల్ స్థలం కోసం, పార్కులు అభివృద్ధి, త్వరితగతిన పూర్తి చేసి త్వరలో ప్రారంభించుకునే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను కోరారు. వారి వెంట నాయకులు మామిడి తిరుపతి, సూపర్ వైజర్ హరీష్, నరేష్, శ్రీనివాస్, సంపత్ తదితరులున్నారు.

# ప్రహారీలు, గేట్ లేని ప్రైవేట్ స్కూల్స్ సేఫేనా ?

**కనీస సౌకర్యాలు ఉన్నట్లేనా?**
**అర్హులైన డ్రైవర్లు ఉన్నారా?**
**విద్యార్థులపై అపరిచిత దాడులు జరిగితే బాధ్యులు ఎవరు ?**
**పాఠశాలలపై విద్యాశాఖ తనిఖీలు, నిఘా ఉన్నట్లేనా ?**

*చిగురుమామిడి, ప్రభాతవార్త*

చిగురుమామిడి మండలంలో 17గ్రామాలు ఉండగా, ప్రతి గ్రామానికి ఓ ప్రభుత్వ పాఠశాల ఉన్న విషయం తెలిసిందే. వీటితో బాటుగా మండలం లోని నాలుగు గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలలు ఉన్నప్పటికి, అవే నాలుగు గ్రామాల్లో గ్రామానికి ఒక్కటి చొప్పున ప్రైవేట్ (ప్రభుత్వామోదిత) పాఠశాలలు కూడా నడుస్తున్నాయి. ఇక్కడి వరకు అంతా బాగానే నడుస్తుంది. అయితే ఈ ప్రైవేట్ పాఠశాలలో చదివే విద్యార్థులకు రక్షణ ఎంత వరకు ఉన్నదనే సందేహాన్ని ప్రైవేట్ పాఠశాలల్లో తమ పిల్లల్ని ఫీజులు పోసి చదివిపిస్తున్న కొంత మంది



తల్లిదండ్రులు ప్రభాతవార్త ద్వారా ప్రశ్నిస్తున్నారు. ముఖ్యంగా రేకొండ గ్రామంలోని ఒకటి నుండి 10వ తరగతి వరకు తరగతులను నిర్వహిస్తున్న ఓ ఇంగ్లీష్ మీడియం పాఠశాలకు ప్రహారీ గోడ కానీ, ఇనుప ఫినిషింగ్ కానీ లేకపోవడంపై సర్వత్రా విమర్శలు వినవస్తున్నాయి. ఇలా ప్రహారీ గోడ లేకపోవడం వలన అపరిచితులు (ఎవరైనా సైకోలు) నేరుగా పాఠశాలలోకి వచ్చి విద్యార్థులను భయభ్రాంతులకు గురి చేస్తే రక్షణ ఎవరు ? లేదంటే మతిస్థిమితం లేని కుక్కలు విద్యార్థులపై దాడి చేస్తే రక్షణ ఎవరు అని తల్లిదండ్రులు ఆవేదన చెందుతున్నారు. ఇక మిగలిన పాఠశాలల్లో కూడా ప్రహారీ గోడలు, మూత్ర శాలలు, మరుగుదొడ్లు, త్రాగునీటి వసతులు కూడా లేవని తల్లి దండ్రులు ఆరోపిస్తున్నారు. ఇక నిత్యం ఇతర గ్రామాల నుండి విద్యా ర్థులను తమ పాఠశాలకు తరలింపు విషయంలో ఉపయో గించే బస్సులు, వ్యాన్ల ఫిట్‌నెస్ ఎంత వరకు సబబుగా ఉన్నదని, అట్టి బస్సులు నడిపే డ్రైవర్లు, సహాయకారులు క్రీనర్లు నిబంధనల మేరకు పనిచేస్తున్నారా అని అడుగుతున్నారు. ప్రమాదం జరిగితేనే సౌకర్యాలను చూస్తారా అని ప్రైవేట్ పాఠశాలకు తమ పిల్లల్ని పంపే తల్లిదండ్రులు విద్యాశాఖను ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వ కనీస నిబంధనలు పాటించి విద్యార్థులకు రక్షణతో బాటు కనీస సౌకర్యాలను కూడా పాటించాలని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలను తల్లిదండ్రులు కోరుతున్నారు. ఇటీవల ఎల్ఎండీ కాలనీలోని సెంట్ ఆంథోనీ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో జరిగిన సంఘటనలో మరణించిన విద్యార్థి సంఘటన తెలిసిందే.

## కాంగ్రెస్ నాయకుల అరెస్టు

*తిమ్మాపూర్, ప్రభాత వార్త:*

సిఎం కేసీఆర్ జగిత్యాల జిల్లా పర్యటన సందర్భంగా కాంగ్రెస్ నాయకులను ఎల్ఎండి పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అరెస్టు అయిన వారిలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు మోరపల్లి రమణా రెడ్డి, ఎంపిటిసి రమేష్, ఎలుక రాజు, రేణికుంటా మైనార్టీ సెల్ అధ్యక్షులు గౌస్ పాషా, మహ్మద్ అశిక్ పాషా, గుంటి మల్లేష్, ఎలుక శ్రీధర్, బి. రాజు, జి. శ్రీనివాస్, వారాల అనిల్‌లను అరెస్టు చేశారు.

## విద్యార్థుల సృజనాత్మకతను వెలికి తీయడానికే సృజన టెక్ ఫెస్ట్



**వేములవాడ, ప్రభాతవార్త :** విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడానికి పాలిటెక్నిక్ కళాశాలలో టెక్ ఫెస్ట్- 2022 కార్యక్రమాన్ని నిర్వహించి నట్లు అగ్రహారం శ్రీరాజరాజేశ్వర ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ బి.రాజగోపాల్ అన్నారు. గురువారం పాలిటెక్నిక్ కళాశాలలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి పాలిటెక్నిక్ సృజన టెక్ ఫెస్ట్ 2022 కార్యక్రమాన్ని నిర్వహించారు. కోరుట్ల, హుస్నాబాద్, అగ్రహారం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు పాల్గొని వివిధ రకాల ప్రాజెక్టులను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రాజగోపాల్ మాట్లాడుతూ ఈ ప్రాజెక్టుల ద్వారా నూతన ఆవిష్కరణలకు నాంది పలుకుతుందని, విద్యార్థుల ప్రయోగాత్మక జ్ఞానం, భావ వ్యక్తీకరణ నైపుణ్యాలు పెంపొందుతాయని తెలిపారు. ఉమ్మడి జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచిన ప్రాజెక్టులను జనవరి 30, 31 తేదీలలో హైదరాబాద్‌లో నిర్వహించే రాష్ట్ర స్థాయి సృజన టెక్ ఫెస్ట్‌కు ఎంపిక చేశారు. రాష్ట్ర స్థాయి పోటీలకు సివిల్ విభాగంలో కోరుట్ల, అగ్రహారం పాలిటెక్నిక్ విద్యార్థుల ప్రాజెక్టులు, ఎలక్ట్రికల్ విభాగంలో అగ్రహారం, హుస్నాబాద్ విద్యార్థుల ప్రాజెక్టులు, మెకానికల్ విభాగంలో కోరుట్ల, అగ్రహారం విద్యార్థులు ప్రాజెక్టులు, టెక్స్‌టైల్, సిసిపి, విభాగంలో అగ్రహారం పాలిటెక్నిక్ ప్రాజెక్టులు ఎంపికైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి సృజన కోఆర్డినేటర్లు శ్రీదేవి, రవికుమార్, ప్రభాకర చారి, కృష్ణ మనోహర్, కళాశాల సృజన కోఆర్డినేటర్ పాల్గొన్నారు.

## ప్రభుత్వం విద్యారంగాన్ని కాపాడుకోవాలి

**- టిఎస్‌యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎ.వెంకట్**



**సిరిసిల్ల, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా నాల్గవ మహాసభలు గురువారం కుసుమ రామయ్య బాలుర ఉన్నత పాఠశాలలో జిల్లా అధ్యక్షులు పాకాల శంకర్‌గౌడ్ అధ్యక్షతన జరిగాయి. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి వెంకట్ పాల్గొని మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పేదలకు విద్యను దూరం చేస్తున్న చర్యలను తిప్పికొట్టి ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కోసం ఉపాధ్యాయులు కృషిచేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగంలో బడ్జెట్ కేటాయింపు తగ్గిస్తూ ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయకుండా ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను పేదలకు దూరం చేస్తోందని అలాగే కేంద్ర ప్రభుత్వం కూడా నూతన జాతీయ విద్యా విధానం పేరుతో విద్యా కార్పొరేటీకరణకు, కేంద్రీకరణకు దారి తీస్తోందని తద్వారా జాతీయ స్థాయిలో ఒకేఒక విధానం పేరుతో సాంఘనిక విద్యకు అవకాశం లేకుండా చేస్తోందని, ఉపాధ్యాయ శిక్షణ సంస్థలను మూసివేయడం అంటే ఉపాధ్యాయులను నియామకం లేకపోవడం అని ఉపాధ్యాయులకు బదులుగా ధార్మిక సంస్థల ప్రతినిధులు స్వచ్ఛంద కార్యకర్తలు పాఠశాలకు వెళ్లి పాఠాలు బోధిస్తారని చెప్పడం విచిత్రంగా ఉందన్నారు. ఆంగ్లభాష ప్రాధాన్యతను తగ్గించి సంస్కృత భాషను తప్పనిసరి చేయడంలో అలాగే పరిశోధన సంస్థలను మూసివేస్తూ శుద్ధ విద్యలను సర్టిఫికెట్ కోర్సు జారీ చేయడం అంటే ఆశాస్త్రీయ భావాలను పెంపొందించడం కాదా అని ప్రశ్నించారు. ఈ విషయాలను గమనించి ప్రభుత్వం చేస్తున్న కుట్రలను ప్రజలకు వివరించి వారి భాగస్వామ్యంతో ప్రభుత్వం విద్యారంగాన్ని కాపాడుకోవాలని ఆస్ఫూర్తి ఈ మహాసభల ద్వారా పొందాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి సత్యానంద్ శ్రీధర్, జిల్లా బాధ్యులు ఉపాధ్యాయులు, వివిధ మండలాల నుంచి వచ్చిన ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన ఎన్నికల్లో జిల్లా అధ్యక్షులుగా పాకాల శంకర్‌గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా గుండమనేని మహేందర్‌రావు, ఉపాధ్యక్షులుగా అంబటి రమేష్, ఎన్.లత, కోశాధికారిగా పరకాల రవీందర్, ఆడిట్ కమిటీ కన్వీనర్‌గా వంగ మల్లేశం, జిల్లా కార్యదర్శిగా పి.మల్లేశం, ఎ.శివకుమార్, స్వామి, భాస్కర్, సంతోష్, తిరుపతి, సరితలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారిగా రాష్ట్ర కార్యదర్శి వ్యవహరించారు.

## రహదారి నిర్మాణానికి రైతుల శ్రమదానం

**చందుర్తి, ప్రభాతవార్త :** చందుర్తి మండలం మర్రిగడ్డ గ్రామం నుండి హన్మాజీపేట గ్రామానికి వెళ్లే రెండు కిలోమీటర్ల రహదారి నిర్మాణం కోసం రైతులు గురువారం శ్రమదానం చేశారు. పంట పొలాల రైతులతో పాటు హనుమాజీపేట గ్రామానికి వెళ్లేందుకు ఈ రహదారి ఎంతో అనువుగా ఉంటుంది. ఈ రహదారి నిర్మాణం చేపట్టాలని రైతులు పలు మారుల అధికారుల, ప్రభుత్వం దృష్టికి తీసు కెళ్లినా ప్రయోజనం లేదని రైతులు వాపోయారు. రెండు కిలోమీటర్ల రహదారి నిర్మాణం కోసం రైతులు నాలుగు లక్షల వరకు జమ చేసి జేసీబీ సాయంతో రోడ్డును నిర్మించారు. ఉపాధిహామీలో రహదారి నిర్మాణం చేపట్టాలని పలుమారుల కోరి నప్పటికీ ప్రయోజనం లేకుండా పోయిందన్నారు. గ్రామంలో గతంలో రెండు రహదారులను కూడా శ్రమదానంతో నిర్మించడం జరిగిందని గ్రామస్తులు తెలిపారు. అలాగే మర్రిగడ్డ-గొల్లపల్లి రహదారి కూడా అధ్వాన్నంగా మారిందని రైతులు తెలి పారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఈ రహదారినైనా నిర్మించాలని రైతులు కోరుతున్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచి నేతికుంట జలపతి మాట్లాడుతూ మర్రిగడ్డ-హన్మాజీపేట రహదారిని నిర్మించాలని పలు మార్లు ఎమ్మెల్యే, అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకపోవడంతో రైతులే డబ్బులు పోగుచేసుకుని రోడ్డు నిర్మాణానికి శ్రీకారం చుట్టారని తెలిపారు.



## మండలంలో మొదలైన సెస్ ఎన్నికల హడావుడి



**ముస్తాబాద్, ప్రభాతవార్త:** సెస్ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదలై డైరెక్టర్ స్థానాలకు రిజర్వేషన్లు ఖరారైనప్పటి నుండి మండలంలో ఒక్కసారిగా ఎన్నికల హడావుడి మొదలైంది. వివిధ పార్టీల నుండి ఆశావాహులు ప్రథమ శ్రేణి నాయకత్వంతో మంతనాలు జరుపుతున్నారు. ఒక్కో పార్టీలో ముగ్గురి కంటే ఎక్కువగా ఆశావాహులు ఎన్నికల బరిలో నిలవడానికి ఉత్సాహం చూపుతుండగా అధిష్టానం ఆశీర్వాదం నాపై ఉంటుందంటే నాపై ఉంటుందని ఎవరికి వారు ధీమా వ్యక్తం చేస్తున్నారు. కాగా సెస్ చైర్మన్ పదవి ముస్తాబాద్ డైరెక్టర్ స్థానానికి వచ్చే అవకాశం ఉంటే ప్రథమ శ్రేణి రాష్ట్ర నాయకుడే ఇక్కడి నుండి బరిలో ఉంటారనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీ ఇప్పటికే తాము మద్దతునిచ్చే అభ్యర్థిని ఖరారు చేయగా మిగతా పార్టీల వారంతా తర్జన భర్జనలు చేస్తూ ఇంకా మంతనాలు సాగిస్తున్నారు. పార్టీ నుండి మద్దతు లభించకపోతే స్వతహాగానైనా బరిలో ఉంటామని ఎవరికి వారే తమ అనుయాయులకు కొందరు ఆశావాహులు చెప్పుకొస్తున్నారు. మండలం మొత్తంలో 6607 ఓట్లు ఉండగా ఇరవై అయిదు వందల ఓట్లు సాధిస్తే చాలు గెలుపు సాధించవచ్చనే ధీమాతో అందుకు తగిన ప్రణాళికలను రచిస్తూ ఎవరికి వారు నమ్మిన బంటులతో లిస్టును సిద్ధం చేసుకుంటున్నట్లు సమాచారం. చివరిగా ఈ ఎన్నికకోసం ఓ నాయకుడు ముప్పై లక్షలైనా ఖర్చు పెట్టడానికి సిద్ధం అని తన అనుచర గణానికి చెప్పుకుంటున్నట్లు కార్యకర్తలు గుసగుసలాడుతుండగా ఈ ఎన్నికల్లో ధన ప్రవాహం జరగకుండా అధికారులు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. పట్టణంలోనే అత్యధిక ఓట్లు కలిగి ఉండడంతో ఎప్పుడు ఏ ఎన్నిక వచ్చినా వినూత్నమైన తీర్పునిచ్చే ముస్తాబాద్ పట్టణ ప్రజలు ఏం చేయనున్నారో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

## ప్రేమ పెళ్లి చేసుకున్నాడని యువకునిపై కత్తితో దాడి

**- పోలీస్ స్టేషన్‌లో లొంగిపోయిన నిందితుడు**

**- హత్యాయత్నం కేసు నమోదు**



**చందుర్తి, ప్రభాతవార్త :** ప్రేమ పెళ్లి చేసుకున్నాడనే నెపంతో చందుర్తి మండల కేంద్రానికి చెందిన బత్తుల పురుషోత్తం అనే యువకుడిని అదే గ్రామానికి చెందిన లింగంపల్లి తిరుపతి గురువారం పురుషోత్తంపై కత్తితో దాడి చేయగా చేతుకు తీవ్ర గాయాలయ్యాయి. పురుషోత్తం ఇదే గ్రామానికి చెందిన లింగంపల్లి తిరుపతి కూతురును మూడు నెలల క్రితం కులాంతర వివాహం చేసుకున్నాడు. కూతురు కులాంతర వివాహం చేసుకున్నదని మనస్తాపంతో ఉన్న తిరుపతి మంచినీటి కోసం వాటర్ ప్లాంట్ వద్దకు వెళ్లిన పురుషోత్తంపై కాపు కాసి కత్తితో దాడి చేశాడు. తీవ్రంగా గాయపడ్డ పురుషోత్తంను వేములవాడ ఆసుపత్రికి తరలించి చికిత్స చేస్తున్నారు. నిందితుడు తిరుపతి పోలీస్ స్టేషన్‌లో లొంగిపోయాడు. సంఘటనపై తిరుపతిపై హత్యాయత్నం కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ జిల్లెల్ల రమేష్ తెలిపారు.

## రుణాలను సద్వినియోగించుకోవాలి

**ధర్మపురి, ప్రభాతవార్త :** సహకార సంఘం ఆధ్వర్యంలో రైతులకు తక్కువ వడ్డీతో అందిస్తున్న రుణాలను రైతులు సద్వినియోగించుకోవాలని డిసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. ధర్మపురి మండలంలోని వివిధ గ్రామానికి చెందిన ఐదుగురు రైతులకు బావి నిర్మాణం, పైప్‌లైన్ తవ్వకం కోసం రూ.15 లక్షల 40 వేలు విలువ గల చెక్కులను గురువారం ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ రైతులు తీసుకున్న రుణాలను సకాలంలో తిరిగి చెల్లించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సింగిల్విండో డైరెక్టర్ పెరుమాండ్ల ఎల్లాగౌడ్, సహకార సంఘం సిఈవో అయ్యోరి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలను కాపాడడం మనందరి బాధ్యత

**- ఎంపీడీవో నీర్ల రమాదేవి**



**ముస్తాబాద్, ప్రభాతవార్త :** మండలంలో హరితహారంలో భాగంగా నాటిన మొక్కలను పరిశీలించిన ఎంపిడివో నీర్ల రమాదేవి రోడ్డు పక్కన నాటి క్రింద పడి ఉన్న మొక్కను నిలబెట్టి కర్రకు కట్టాక ఉపాధిహామీ కూలీలతో మాట్లాడుతూ మొక్కలను నాటడమే కాకుండా వాటిని పరిరక్షించడం మనందరి బాధ్యతగా స్వీకరించాలని మీరు హరితహారంలో నాటిన మొక్కలనే కాకుండా ప్రభుత్వం ప్రతీ ఇంటికి అందించిన మొక్కలను సైతం కాపాడాలని మీ ఇరుగు పొరుగు వారికి చెట్లను కాపాడాలని చెపాల్సని మనందరి బాధ్యతగా స్వీకరించినప్పుడే హరిత విప్లవాన్ని సృష్టిస్తామని అన్నారు. మండలంలోని ప్రతీ పౌరులు మొక్కలను నాటడం మొక్కలను పెంచడం అలవాటు చేసుకోవాలని ప్రకృతి సంపదను సృష్టించుకోవాలని ఈ సందర్భంగా ప్రజలను కోరారు.

# పేదింటి ఆడబిడ్డ కుటుంబాల్లో కళ్యాణ కాంతులు

**- ఎంపీపీ గంగం స్వరూపరాణి, జడ్పీటీసీ గట్ల మీనయ్య**

**రుద్రంగి, ప్రభాతవార్త :** పేదింటి ఆడబిడ్డల కుటుంబాల్లో కళ్యాణలక్ష్మి పథకం కళ్యాణ కాంతులను తీసుకువచ్చిందని ఎంపీపీ గంగం స్వరూపారాణి, జడ్పీటీసీ గట్ల మీనయ్య అన్నారు. రుద్రంగి మండలానికి చెందిన 9 మంది లబ్ధిదారులకు మంజూరైన కళ్యాణలక్ష్మి చెక్కును స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో గురువారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ పథకాల ద్వారా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆడబిడ్డలకు మేనమామ కట్నం కింద రూ.లక్షా 16 రూపాయలు అందిస్తూ అండగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వంపై కక్ష ధోరణి అవలంభిస్తుందని ప్రజలు బిజెపి ప్రభుత్వానికి గుణపాఠం చెబుతారన్నారు. బావుల వద్ద మీటర్లను బిగిస్తామని అంటున్నారని అట్టి మీటర్లను బిగించకుండా కేసీఆర్ ముందుకెళ్తున్నారని వారికి రైతులు సహాయ సహకారాలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఏనుగుల శ్రీనివాస్, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు కేసీరెడ్డి నర్సారెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంటె నర్సయ్య, కోఆప్షన్ సభ్యురాలు జమీలా బేగం, వార్డు సభ్యులు చెప్యాల గణేష్, గ్రామశాఖ అధ్యక్షుడు దయ్యాల కమలాకర్, నాయకులు గంగ మహేష్, పూదరి శ్రీనివాస్, నారాయణ, గంగరాజం, తలారి నర్సయ్య, ఆర్ఐ నవీన్, జూనియర్ అసిస్టెంట్ వినోద్ పాల్గొన్నారు.



## అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి

**-- మానకొండూరు ఎమ్మెల్యే రసమయి బాలకిషన్**

*తిమ్మాపూర్, ప్రభాత వార్త:*

తెలంగాణ ప్రభుత్వం అన్ని వర్గాల అభివృద్ధికి కృషి చేస్తుందని మానకొండూరు ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అన్నారు. మానకొండూరు నియోజకవర్గం తిమ్మాపూర్ మండలంలో తొలిపొద్దు కార్యక్రమంలో భాగంగా సుడిగాలి పర్యటన చేశారు. ముందుగా పోరండ్ల గ్రామానికి చేరుకుని మన్నెంపల్లి, మల్లాపూర్, పోలంపల్లి, మొగిళిపాలెం, పర్లపల్లి, నల్లగొండ, నుస్తులాపూర్ గ్రామాలలో విస్తృతంగా పర్యటించి లబ్ధిదారుల ఇళ్ళకు స్వయంగా వెళ్ళి కళ్యాణలక్ష్మి, సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... పేదల సంక్షేమం, అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, సిఎంఆర్ఎఫ్ పేదలకు ఆసరాగా నిలుస్తున్నాయని అన్నారు. గత పాలకులు పేదింటి ఆడబిడ్డలని పట్టించుకోలేదన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలు అమలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు రెడ్డి త్రివేణి, మేడి అంజయ్య, బొజ్జ తిరుపతి, దన్నామనేని శోభా, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రావుల రమేష్, ఉప సర్పంచులు పొన్నం అనిల్ గౌడ్, కిన్నెర సతీష్, టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి, ఆత్మ చైర్మన్ పాశం అశోక్ రెడ్డి, పారునంది జలపతి, కీసర శ్రీనివాస్, పెట్టెం రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## తడి, పొడి చెత్తను వేరు చేయాలి

**-- విద్యార్థులకు అవగాహన కల్పించిన మున్సిపల్ కమీషనర్ సమ్మయ్య**

*జమ్మికుంట, ప్రభాత వార్త:*

తడి, పొడి చెత్తను వేరు చేయాలని మున్సిపల్ కమీషనర్ సమ్మయ్య విద్యార్థులకు అవగాహన కల్పించారు. స్వచ్ఛ్ సర్వేక్షన్ 2022 - 2023 కార్యక్రమంలో భాగంగా జమ్మికుంట పట్టణంలోని జడ్పిహెచ్ఎస్ బాయ్స్ హైస్కూల్‌లో గురువారం పిల్లలకు చెత్తపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమీషనర్ సమ్మయ్య మాట్లాడుతూ.... ప్రతి ఒక్కరు కూడా మన ఇంటి నుండి వెలువడే చెత్తను తడి, పొడి, హానీ కలిగించే వస్తువులను వేరు చేసి మన ఇంటి దగ్గరికి రోజు వచ్చే మున్సిపల్ వాహనానికి ఇవ్వాలని అన్నారు. మీరు ఇంటికి వెళ్ళాక తడి, పొడి హానీకరమైన వస్తువులపై వేరు చేసే విధానాన్ని మీ తల్లిదండ్రులకు తెలియజేయాలని మున్సిపల్ కమీషనర్ సమ్మయ్య పిల్లలకు సూచనలు ఇచ్చారు. అదే విధంగా స్కూల్ పిల్లలకు ఎన్విరాన్మెంట్ గురించి వ్యాసరచన డ్రాయింగ్ కాంపిటేషన్ నిర్వహించారు. ఈ డ్రాయింగ్ కాంపిటేషన్‌లో ఉత్తమంగా డ్రాయింగ్ వేసిన పిల్లలకు సర్టిఫికేట్స్ బహుమతులు మున్సిపల్ కమీషనర్ సమ్మయ్య అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో విడపు శ్రీనివాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆకుల సదానందం, పాఠశాల ఉపాధ్యాయులు, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ శ్రీకాంత్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## గుజరాత్‌లో బిజెపి విజయం సాధించడం పట్ల జమ్మికుంట పట్టణ శాఖ ఆధ్వర్యంలో విజయోత్సవ సంబరాలు

*జమ్మికుంట, ప్రభాత వార్త:*

గుజరాత్ రాష్ట్రంలో బిజెపి పార్టీ అత్యధిక మోజార్టీతో విజయం సాధించడం పట్ల జమ్మికుంట పట్టణ శాఖ అధ్యక్షులు జీడి మల్లేష్ ఆధ్వర్యంలో జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తా వద్ద బిజెపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు భారీగా తరలివచ్చి విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా బిజెపి జమ్మికుంట పట్టణ శాఖ అధ్యక్షులు జీడి మల్లేష్ మాట్లాడుతూ..... గుజరాత్ ఎన్నికల్లో బిజెపి విజయ డంక మోగించిందని, ఒక్కసారి కాదు రెండు సార్లు కాదు ఏకంగా ఏడోసారి అధికారాన్ని కట్టబెట్టిన గుజరాత్ ప్రజలకి నరేంద్ర మోడీ గతంలో సిఎం గా ఉన్నప్పుడు ప్రధానమంత్రిగా కొనసాగుతున్న సందర్భంలో కూడా భారతదేశం అన్ని దేశాలలో ముందుకు పోతుందని గమనించిన గుజరాత్ రాష్ట్ర ప్రజలు ఇంతటి విజయాన్ని ఇవ్వడం జరిగిందని అన్నారు. కాగా జమ్మికుంట పట్టణ శాఖ ఆధ్వర్యంలో విజయం పట్ల స్వీట్లు పంపిణీ చేస్తూ సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో జీడి మల్లేష్, పల్లపు రవి, ఇటుకల స్వరూప, మోడం రాజు, ఠాగూర్ రాకేష్, గిరవేణి విజేందర్, కైలాస కోటి గణేష్, కొండ్లె నాగేష్, గర్రెపల్లి నిరూప రాణి, బూరుగుపల్లి రామ్, దేవులపల్లి నవీన్, ఎండి. రజియా, వీరస్వామి, ఇల్లందుల శ్రీనివాస్, కనుమల లక్ష్మి, కొంద్ర సులోచన, మారపల్లి అన్నపూర్ణ, తాళ్ళపల్లి తిరుపతి, సుధాకర్, అమరేందర్, రాజేష్, కుమార్, సదానందం, రాజు, సంపత్ తదితరులు పాల్గొన్నారు.



## కొండగట్టుకు 100 కోట్ల నిధుల మంజూరుపై కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

*మల్యాల, ప్రభాత వార్త:*

సిఎం కేసీఆర్ కొండగట్టు ఆలయ అభివృద్ధికి 100 కోట్ల రూపాయలు కేటాయిస్తున్నట్లు ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ గురువారం మల్యాల మండలం కొండగట్టు దేవస్థానం దిగువ స్టేజీ వద్ద ముత్యంపేట గ్రామానికి చెందిన టిఆర్ఎస్ నాయకులు టపాసులు కాల్చి, స్వీట్లు పంపిణీ చేసి భారీ ఎత్తున సంబరాలు నిర్వహించారు. ఇందులో భాగంగా ముత్యంపేట సర్పంచ్ బద్ధం తిరుపతి రెడ్డి, టిఆర్ఎస్ నాయకులు ఆధ్వర్యంలో కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మిట్టపల్లి విమల, జడ్పిటిసి రామ్ మోహన్ రావు, మల్యాల మేజర్ పంచాయతీ సర్పంచ్ మిట్టపల్లి సుదర్శన్, టిఆర్ఎస్ అధ్యక్షులు జనగం శ్రీనివాస్, ముత్యంపేట ఉప సర్పంచ్ త్రినాథ్, నాయకులు పంజాల మల్లేశం, డిష్ శ్రీనివాస్, గుర్రం మల్లేశం పాల్గొన్నారు.




## నూతన వధూవరులను ఆశీర్వదించిన గెల్లు శ్రీనివాస్ యాదవ్

*జమ్మికుంట, ప్రభాత వార్త:*

జమ్మికుంట పట్టణంలోని ఎంపిఆర్ గార్డెన్స్‌లో గురువారం పవన్ మోటార్స్ హీరో షోరూం యజమాని అలిమెళ్ళ శ్రీవాణి - రాజేంద్ర ప్రసాద్ కుమార్తె సింధు - సందీప్ వివాహ వేడుకలకు టిఆర్ఎస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ గెల్లు శ్రీనివాస్ యాదవ్ పాల్గొని నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ దేశిని స్వప్న కోటి, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పొనగంటి మల్లయ్య, మాజీ మార్కెట్ చైర్మన్ తుమ్మేటి సమ్మిరెడ్డి, జిల్లా రైతు సమన్వయ కమిటి మెంబర్ కనపర్తి లింగారావు, జమ్మికుంట మున్సిపల్ కౌన్సిలర్లు బొద్దుల అరుణ రవీందర్, మారపల్లి బిక్షపతి, టిఆర్ఎస్ పార్టీ నాయకులు కొమ్ము నరేష్, టిఆర్ఎస్వీ నాయకులు పర్లపల్లి నాగరాజు, ఆవుల తిరుపతి యాదవ్, దేవునూరి వినయ్ తదితరులు పాల్గొన్నారు.



## అంగరంగ వైభవంగా శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి దర్వాజా ముహుర్తం

*జమ్మికుంట, ప్రభాత వార్త:*

జమ్మికుంట పట్టణంలోని శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి దర్వాజ ముహుర్తం



అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆబాది జమ్మికుంటలోని శ్రీ లక్ష్మి చెన్న కేశవ స్వామి నూతన ఆలయ దర్వాజా ముహుర్తం వేద బ్రహ్మాణుల ఆధ్వర్యంలో వార్డు కౌన్సిలర్లు భోగం సుగుణ, దయ్యాల శ్రీనివాస్, ఆలయ కమిటి అధ్యక్ష కార్యదర్శులు ఆకుల మహేందర్, మాగంటి భాస్కర్, భోగం వెంకటేష్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. భక్తులు, గ్రామ ప్రజలు అధికసంఖ్యలో పాల్గొని స్వామివారి సేవలో పాల్గొన్నారు.

## మహిళలు కలిసికట్టుగా యూనిట్‌లు స్థాపించాలి

**-- నాబార్డ్ ఏజిఎమ్ అనంత్**

*జమ్మికుంట, ప్రభాత వార్త:*

శిక్షణ పొందిన మహిళలు ఒక గ్రూప్‌గా ఏర్పడి కలిసికట్టుగా యూనిట్లు ఏర్పాటు చేయాలని నాబార్డ్ ఏజిఎమ్ అనంత్ సూచించారు. గురువారం



స్థానిక కృషి విజ్ఞాన కేంద్రంలో స్పందన సేవా సొసైటి ఆధ్వర్యంలో మగ్గం వర్క్‌లో శిక్షణ పొందిన మహిళలకి స్టైఫండ్ చెక్కులను ఆయన మహిళలకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... మహిళలు యూనిట్లు స్థాపించాలని కోరారు. తద్వారా ఆదాయాన్ని పెంపొందించుకోవాలన్నారు. అంతకు ముందు మహిళలు ఏర్పాటు చేసిన మగ్గం యూనిట్లను ఆయన సందర్శించి పలు సూచనలు చేశారు. వ్యాపారాన్ని విస్తరించేందుకు రుణాలను అందజేయనున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌతమి, దేవి, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి

**-- ఐసిటిసి కౌన్సిలర్ సుజాత**

*జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:*

మహిళలు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని తద్వారా అంటువ్యాధులు సోకకుండా చూసుకోవచ్చని ఐసిటిసి కౌన్సిలర్ సుజాత అన్నారు. గురువారం స్థానిక కృషి విజ్ఞన కేంద్రంలో మహిళలకి స్పందన సేవా సొసైటి ఆధ్వర్యంలో ఆరోగ్యం, పరిశుభ్రత అనే అంశంపై సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. తద్వారా వ్యాధుల బారిన పడకుండా చూడవచ్చన్నారు. ఐరన్ లోపం రాకుండా ఆకుకూరలు,పండ్లు ఎక్కువగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కెవికె శాస్త్రవేత్త ప్రశాంతి, సొసైటి సభ్యులు గౌతమి, దివ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంగ్రామ యాత్రలో నల్ల రత్నాకర్‌రెడ్డి

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రజల సమస్యల కోసం బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ చేపట్టిన ప్రజా సంగ్రామ యాత్ర బుధవారం ఖానాపూర్ సరిహద్దులో కొనసాగింది. ఈ యాత్రలో బీజేపీ పార్టీ రిటైర్డ్ టీచర్ అధ్యక్షులు నల్ల రత్నాకర్‌రెడ్డి పాల్గొన్నారు. రాష్ట్ర ప్రజల సమస్యలపై ఈ పాదయాత్ర చేస్తున్నామని,రాష్ట్ర ప్రజలందరూ రాబోయే రోజుల్లో బీజేపీ పార్టీకి మద్దతు తెలిపాలని రత్నాకర్‌రెడ్డి కోరారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ

నేరడిగొండ,ప్రభాతవార్త:



జడ్పీటీసీ సభ్యుడు జాదవ్ అనిల్ అన్నయ్య శ్యామ్‌రావ్ (ఏఎస్సై) ఇటీవల అనారోగ్యంతో చనిపోయారు. ఈవిషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర మహిళా కమీషన్ సభ్యురాలు కుమ్ర ఈశ్వరిబాయి బుధవారం నేరడిగొండ మండలంలోని రాజుర గ్రామానికి వెళ్లి అనిల్ జాదవ్ కుటుంబాన్ని పరామర్శించారు. ఈసందర్భంగా కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆమె వెంట గుడిహత్నూర్ కో ఆప్షన్ సభ్యులు షేక్ జమీర్, ఎంపీటీసీలు శగీర్ ఖాన్, కేంద్రే న్యాను, రైతు సమన్వయ సమితి గుడిహత్నూర్ మండల అధ్యక్షులు బూర్ల లక్ష్మీనారాయణ, సర్పంచ్ తిరుమల గౌడ్, నాయకులు రమేశ్ జాదవ్, పీఏ సీఎస్ మన్నూర్ చైర్మన్ ప్రకాష్‌కరాడ్, గప్పార్, నిల్కాంట్, సుశీల్, భీంరావ్ ఉన్నారు.

## ముథోల్‌లో కొవ్వొత్తుల ర్యాలీ

ముథోల్, ప్రభాతవార్త :



మండల కేంద్రమైన ముథోల్‌లో గల యశ్వంత్ నగర్‌లో నలంద బుద్ధ విహార్ కమిటి ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకుని కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. వర్ధంతి సందర్భంగా ఆలయ చిత్రపటానికి పూజమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నలంద బుద్ధ విహార్ కమిటి సభ్యులు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా మనకు ప్రసాదించిన హక్కులను ప్రతి ఒక్కరు వినియోగించుకుంటూ భారతదేశ పౌరుడిగా బాధ్యతలను కూడా సక్రమంగా నిర్వర్తించాలని అన్నారు. అంబేద్కర్ జీవితం ప్రతీ ఒక్కరికి ఆదర్శప్రాయమని ప్రతీ ఒక్కరు దళిత బిడ్డ ఉన్నత విద్య అభ్యసించి ఒక్కొక్కరు ఒక్కొక్క అంబేద్కర్ అయి బముజనోదరణకై కృషిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నలంద బుద్ధ విహార్ కమిటి సభ్యులు గంగాధరన, శ్రావన్, బాబురావు, దిగంబరన, ప్రకాష్, రాహుల్, శ్యామ్‌రావు, పాండురంగ్, సుభాష్, రఘునాథ్, విశ్వనాథ్, యువకులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో ముందస్తు అరెస్టులు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

పెద్దపల్లి జిల్లాలో పలు పార్టీల నాయకులను ముందస్తు అరెస్టులు చేశారు. జగిత్యాలలో ముఖ్యమంత్రి కెసిఆర్ పర్యటన సందర్భంగా పెద్దపల్లిలోని ప్రతిపక్ష పార్టీలు బిజెపి, కాంగ్రెస్ నాయకులను అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించి, అనంతరం విడిచి పెట్టారు. అరెస్టయిన వారిలో బిజెపి నాయకులు మైనారిటీ మోర్చ జిల్లా అధ్యక్షుడు ఎండి.ఫహీం, బిజెపి సీనియర్ నాయకులు కరుణాకర్, వి.శ్రీనివాస రావు, నర్సింగంతోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు బి.సురేష్ గౌడ్, డి.జగదీష్, సునీల్ గౌడ్‌తోపాటు పలువురు పాల్గొన్నారు.

## రిమ్స్‌లో పసిపాప మృతి

### రిమ్స్ ఎదుట ఆదివాసీ సంఘాల నాయకులు ఆందోళన

సిరికొండ, ప్రభాతవార్త:

మండలంలోని రాజంపేటకు చెందిన మండది లక్ష్మీబాయి దేవరవు దంపతులకు ఐదు రోజు క్రితం ఆదిలాబాద్ రిమ్స్ ఆస్పత్రిలో మగ బిడ్డకు జన్మనిచ్చారు.బుధవారం పసి పాప మరణించారు. డాక్టర్ నిర్లక్ష్యం వల్ల మా బిడ్డ చనిపోయిందని తల్లిదండ్రులు కన్నీరు పెట్టారు.వారికి మద్దతుగా రిమ్మ సర్పంచ్ అనిల్ మెస్రం భాస్కర్‌లు ఆదివాసీ సంఘాలు ఆందోళన చేపట్టారు. నిర్లక్ష్యం వల్ల మా బిడ్డ చనిపోయిందన్నారు. వారిని కఠినంగా శిక్షించాలన్నారు. బాధితులను ఆదుకోవాలని కోరారు.

## బీజేపీ గూటికి చేరిన నాయకులు

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



ఆదిలాబాద్ మున్సిపల్‌లోని భాగ్యనగర్ మాజీ వార్డు కౌన్సిలర్, టీఆర్ఎస్ నాయకుడు కృష్ణ బుధవారం జిల్లా అధ్యక్షులు పాయల శంకర్ ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ సమక్షంలో తన సొంత గూటికి చేరారు. బండి సంజయ్ నాయకత్వంలో జిల్లా అధ్యక్షులు పాయల్ శంకర్ ఇచ్చిన ధైర్యంతో తిరిగి బీజేపీలోకి చేరానని కృష్ణ అన్నారు. టీఆర్ఎస్ పార్టీలో కార్యకర్తలకు విలువ లేకుండా పోయిందని, పార్టీలో గుర్తింపు లేదని, కాలనీ సమస్యలు పరిష్కారం కావడం లేదన్నారు వీరితో పాటు పట్టణ లారీ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఉమేశ్, అనేక మంది యువకులు బీజేపీలో చేరారు. ఈకార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి అండగా ఉంటాం

### జిల్లా ఎస్పీ డి ఉదయ్‌కుమార్‌రెడ్డి

### మరణించిన కానిస్టేబుల్ అంత్యక్రియలలో పాల్గొన్న ఎస్పీ

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా ముఖ్యమంత్రి కేసీఆర్ పర్యటన సందర్భంగా ఆదిలాబాద్ జిల్లా నుంచి ఇంద్రవెల్లి పోలీసు స్టేషన్‌కు సంబంధించిన కానిస్టేబుల్ చవాన్ పరుశురాం జగిత్యాలకు వెళ్లారు. బందోబస్తులో భాగంగా మంగళవారం సాయంత్ర హఠాత్తుగా గుండెపోటుతో చవాన్ పరుశురాం మరణించారు. ఈ విషయాన్ని తెలుసుకున్న జిల్లా ఎస్పీ డి ఉదయ్‌కుమార్‌రెడ్డి బుధవారం చవాన్ పరుశురాం స్వగ్రామం ఉట్నూర్ మండలంలోని వడోని గ్రామానికి వెళ్లి బాధిత కానిస్టేబుల్ అంత్యక్రియలు పాల్గొని కుటుంబానికి సంతాపం తెలియజేశారు. బాధిత కుటుంబానికి అంత్యక్రియల నిమిత్తం రూ.20,000 అందజేసి కుటుంబానికి ప్రభుత్వపరంగా వచ్చే ప్రయోజనాలను అందజేసి విధంగా కృషి చేస్తానని తెలిపారు. ఈకార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఎస్ శ్రీనివాస్‌రావు, ఉట్నూర్ ఏఎస్పీ హర్షవర్ధన్, జిల్లా పోలీసు అసోసియేషన్ అధ్యక్షుడు పెంచాల వెంకటేశ్వర్లు, ఉట్నూర్ సీఐ సైదాపూర్, ఎస్సై డి. సునీల్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నాయకుల అరెస్ట్

చందుర్తి, ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లాకు బుధవారం ముఖ్యమంత్రి కేసీఆర్ వస్తున్న నేపథ్యంలో చందుర్తి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులను అరెస్టు చేశారు. జడ్పీటీసీ నాగం కుమార్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చింతపంటి రామస్వామి, డిసిసి ప్రధాన కార్యదర్శి గొట్టె ప్రభాకర్, ఎంపిటిసి పులి రేణుక సత్యం, నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ బొజ్జ మల్లేశం, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ప్రెసిడెంట్ ధర్మపురి శ్రీనివాస్, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు బాణాల రవీందర్‌రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు దారం చంద్రం, శ్రీధర్‌రావు, హన్మంతరెడ్డి తదితరులను అరెస్టు చేశారు. అనంతరం సాయంత్రం వదిలిపెట్టారు.

## ఆదిలాబాద్ వార్త

## ముఖ్యమంత్రి సభకు తరలిన టిఆర్ఎస్ నాయకులు

చందుర్తి, ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన ముఖ్య మంత్రి కేసీఆర్ బహిరంగ సభకు చందుర్తి మండలం నుంచి భారీ సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. అన్ని గ్రామాల నుంచి వాహనాలు సమకూర్చి కార్యకర్తలను తరలించారు. ఎంపీపీ బైరగోని లావణ్య, మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మ్యాకల ఎల్లయ్య, రుద్రంగి మార్కెట్ చైర్మన్ ఏనుగుల శ్రీనివాస్, సింగిల్విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్, కోఆప్షన్ సభ్యులు బత్తుల కమలాకర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పొన్నాల శ్రీనివాస్‌రావు, మాజీ చైర్మన్ దప్పుల అశోక్, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు సింగిల్విండో డైరెక్టర్లు, తెరాస నాయకులు, ముఖ్యమంత్రి సభకు తరలివెళ్లారు.


వార్త
విలేకరులు కావలెను
ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో పనిచేయుటకు ఈ కింది సెంటర్లలో అనుభవం కలిగిన విలేకరులు కావలెను
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత
మంచిర్యాల జిల్లా: దండేపల్లి, జైపూర్, భీమారం, వేమనపల్లి, రామక్రిష్ణాపూర్, కాసిపేట, నెన్నెల, భీమిని, తాండూర్
ఆసిఫాబాద్ జిల్లా: ఆసిఫాబాద్ , సిర్పూర్ (యు), రెబ్బెన, లింగాపూర్
నిర్మల్ జిల్లా: మామడ, కడం, బైంసా, కుంటాల, సోన్
ఆదిలాబాద్ జిల్లా: ఉట్నూర్, బేల, గుడిగూడ, తలమడుగు, మావల, బజార్ హత్నూర్
సంప్రదించాల్సిన చిరునామా
జాగు వెంకటరత్నం
రిజనల్ మేనేజర్, వరంగల్
సెల్ : 8008003364, 7780374921
బ్యూరో ఇంఛార్జి
సెల్ : 8886180180

# ఘనంగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతి

**పెంబి,ప్రభాతవార్త :**
భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ భీమ్‌రావు రాంజీ అంబేద్కర్ 66వ వర్ధంతిని పెంబి మండల కేంద్రంలో మండల అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని ప్రధాన వీధుల్లో బాబాసాహెబ్ అంబేద్కర్ పాటలతో ర్యాలీ నిర్వహించి విగ్రహం వద్ద కొద్ది క్షణాలు మౌనం పాటించారు. అనంతరం పంచశీల జెండాను, నీలి రంగు జెండాను ఆవిష్కరించి పూలతో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రాసి దేశంలోని ప్రజలందరికి స్వేచ్ఛా సమానత్వాన్ని అందించారని అన్నారు. ప్రపంచ మేధావిగా పేరు



పొంది ప్రపంచానికే స్ఫూర్తిగా నిలిచారని అన్నారు. దేశంలోని ప్రజలందరూ బీఆర్ అంబేద్కర్ గొప్ప తనాన్ని తెలుసుకొని ఆదర్శంగా జీవించాలని అన్నారు. ఈ కార్యక్ర మంలో అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు గోదూరి బద్దయ్య, టీఏవైఎస్ఎస్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి మల్లెపెల్లి స్వామి, అంబేద్కర్ సంఘం జిల్లా ఉపాధ్యాక్షులు అర్ల రమేష్, మండల ఉపాధ్యాక్షులు ధర్మ రాజు, మాజీ అధ్యక్షులు బోరె రమేష్, నాయకులు తోకల మహేందర్, అబ్జాల్‌ఖాన్, గోదూరి సరోజ, ఉపేందర్, రాజశేఖర్, చిన్నయ్య, నారపాక రాజేందర్, గణేస్మ, పటేల్, మల్లికార్జున్, వరప్రసాద్, మోజేష్, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# నిర్మల్ వార్త

## కాంగ్రెస్‌లోకి తురాటి గోవిందరాజు

**ముథోల్,ప్రభాతవార్త :**



డీసీసీ అధ్యక్షులుగా ఉన్న పవార్ రామారావు పటేల్ కాంగ్రెస్ పార్టీని వీడటంతో ముథోల్ నియోజకవర్గ పరిధిలో ఏర్పడిన నష్టాన్ని పూడ్చేందుకు గాను కాంగ్రెస్ పార్టీ అధిస్టానం కసరత్తులు ముమ్మరం చేస్తుంది. నియోజకవర్గంలోని పార్టీకి పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు ప్రణాళిక బద్ధంగా వ్యవహరిస్తోంది. వివిధ కారణాలతో కాంగ్రెస్‌ను వీడిన నాయకులతో పాటు ఆయా పార్టీల్లోని అసంతృప్తి నేతలను చేరదీసేందుకు చర్యలను వేగవంతం చేసింది. వీరితో పాటు తటస్థ వైఖరి స్వతంత్రం గానున్న నేతలపై సైతం కాంగ్రెస్ నజర్ పెట్టింది. ఏఐసీసీ కార్యక్రమాల అమలు కమిటి చైర్మన్ ఏలేటి మహేశ్వర్ రెడ్డి వ్యూహ ప్రతివ్యూహాలతో ముథోల్ నియోజకవర్గ పరిధిలో కాంగ్రెస్‌ను పటిష్ట పరిచేందుకు ముమ్మర చర్యలు చేపడుతున్నారు. రెండు దఫాలుగా చర్యలు జరిపినట్లు సమాచారం, ఈనెల 20వ తేదీ తరువాత గోవిందరాజు కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు గాను రంగం సిద్ధమైనట్లు వార్తలు వినిపస్తున్నాయి. వీరితో పాటు కొంత మంది కాంగ్రెస్‌లో చేరనున్నట్లు రంగం సిద్ధమైనట్లుగా తెలిసింది.

## ఎంబీబీఎస్ విద్యార్థినికి ఆనందిత ఫౌండేషన్ చేయూత

**ముథోల్,ప్రభాతవార్త :**



కుభీర్ మండలంలో సిరవెల్లి(హెచ్) గ్రామానికి చెం దిన దళిత విద్యార్థిని సంకీర్తన నీట్ పరీక్షలో ర్యాంకు సాధించి మల్లారెడ్డి మెడికల్ కాలేజిలో సీటు వచ్చింది. పేదరికంతో ఫీజు చెల్లించలేక దాతల సహాయం కోసం ఎదురుచూస్తోంది. ఈ నేపథ్యంలో బుధవారం ఆనందిత ఫౌండేషన్ చైర్మన్ లక్ష్మణ్ స్పందించి ఫౌండేషన్ తరపున 5 సంవత్సరాలు సిలబర్ పుకాలు ఆర్థిక మద్దతు ఇచ్చారు.

## భారత సాయుధ దళాల పతాక దినోత్సవం

**ముథోల్,ప్రభాతవార్త :**



ముథోల్ మండల కేంద్రంలోని శ్రీ సరస్వతి శిశు మందిరం ఉన్నత పాఠశాలలో భారత సాయుధ దళాల పతాకోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అకాడమిక్ ఇంచార్జి స్వప్న శర్మ మాట్లాడుతూ దేశ రక్షణ కోసం అహర్నిశలు కృషిచేస్తూ శత్రువుల బారి నుండి దేశాన్ని రక్షిస్తున్న సాయుధ దళాల త్యాగాలు మరువలేనివని అన్నారు. వారి కుటుంబాలకు అండగా నిలబడడం మనందరి బాధ్యత అని గుర్తుచేశారు. జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జాతీయ గీతాలపన చేశారు. విద్యార్థులు పిరమిడ్‌లను ప్రదర్శించారు.

## దేగామలో దత్త జయంతి ఉత్సవాలు

**భైంసారూరల్,ప్రభాతవార్త :**



భైంసా మండల కేంద్రంలోని దేగామ గ్రామంలో శ్రీ సాయిబాబా ఆలయం వద్ద దత్త జయంతి ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు సర్పంచ్ బొబ్బిలి శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ దత్త జయంతి జాతర సందర్భంగా అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ప్రతీ సంవత్సరం దత్త జయంతి ఈ గ్రామంలో జరుపుకుంటామని ఆయన అన్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో పంతులు సాయి విశ్వనాథ్, గ్రామ ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.

## ట్రిపుల్ ఐటీలో ఓటరు నమోదు కార్యక్రమం

**ముథోల్,ప్రభాతవార్త :**



బాసర ట్రిపుల్ ఐటీలో బుధారం ఏర్పాటు చేసిన ఓటరు నమోదు కార్యక్రమాన్ని భైంసా ఆర్డీవో రవికుమార్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్య పరిరక్షణలో ఓటే ఒక ఆయుధమని అన్నారు. అర్హులైన ప్రతీ ఒక్కరు ఓటు హక్కు నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నారాయణ, ఆర్ఐ నారాయణరావు పటేల్, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

## బాసర ఆలయంలో చండీహోమం

**ముథోల్,ప్రభాతవార్త :**



ప్రసిద్ధ పుణ్యక్షేత్రం బాసర జ్ఞాన సరస్వతి ఆలయంలో మాస పూజ చతుర్వేత సరస్వతి మంత్ర సహిత చండీ హోమాన్ని బుదవారం ఆలయ పూజారులు నిర్వహించారు. ఈ సందర్భంగా రక్షాబంధనం, పుణ్య:హావచనం, మృత్యుంజయ, ధన్వంతరి, రుద్రశాంతి,హోమాలను జరిపారు. అనంతరం దత్త జయంతి సందర్భంగా ఆలయ ప్రాంగణంలోని దత్తాత్రేయ ఆలయంలో అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటుకై బండి సంజయ్‌కి వినతిపత్రం

**పెంబి,ప్రభాతవార్త :**
బీజేపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ 5వ విడత ప్రజా సంగ్రామ



యాత్రలో భాగంగా ఖానాపూర్ నియోజకవర్గానికి వచ్చిన సందర్భంగా పెంబి మండలంలోని మున్నూరు కాపు సంఘం సభ్యులు బండి సంజయ్‌కి ఆహ్వానం పలికి శాలువాతో సన్మానించారు. మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం సభ్యులు పుప్పాల మల్లేష్, సుతారి మహేందర్, బైన చిన్నయ్య, పుప్పాల రవి,ఐదు వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఇండిక్యాష్ ఏటీఎంను ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్

**నిర్మల్ అర్బన్, ప్రభాతవార్త :**




నిర్మల్ పట్టణం గాంధీ చౌక్ ప్రాంతంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఇండిక్యాష్ ఏటీఎంను బుధవారం మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. యాజమాన్యం కూన శ్రీనివాస్, నిమ్మల రాజేంద్ర ప్రసాద్,బ్రహ్మదండి నరేష్ శుభాకాంక్షలు తెలిపారు. మున్సిపల్ చైర్మన్‌ను పలువురు నాయకులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్‌లు మేడారం అపర్ణ ప్రదీప్, పూదరి రాజేశ్వర్, లక్కాకుల నరహరి, ఎడిపెల్లి నరేందర్, బిట్లింగ్, నవీన్, ముజాయిద్ చౌస్, రాజేశ్వర్, కాలనీవాసులు, తదితరులు ఉన్నారు.

## మునిపెల్లిలో ఘనంగా దత్తాత్రేయ జయంతి ఉత్సవాలు

**లక్ష్మణచాంధ, ప్రభాతవార్త :**



లక్ష్మణచాంద మండలంలోని మునిపెల్లి గ్రామంలో గల శివదత్తసాయినాథ ఆలయంలో దత్తజయంతి ఉత్సవాలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఆలయంలోని సాయిబాబా, శివలింగం,దత్తాత్రేయక, గణపతి, విగ్రహాలకు పాలాభిషేకం చేసి నూతన వస్త్రాలను అలంకరించారు. పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయా దేవతామూర్తుల విగ్రహాలు, చిత్రపటాలు పల్లకిలో ప్రతిష్టించి ఊరేగింపు నిర్వహించారు. బ్యాండు మేళాలు, మహిళల మంగళహారతుల మధ్య పల్లకి ఊరేగింపు కన్నుల పండువగా సాగింది. ఈ ఉత్సవంలో స్థానిక సర్పంచ్ కమల్‌కోట పద్మ వెంకట్‌రెడ్డి, ఉప సర్పంచ్ రాంపెల్లి రమేష్, నిర్మల్ మార్కెట్ కమిటి డైరెక్టర్ గురాల లింగారెడ్డి, గ్రామాభివృద్ధి కమిటి సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఖాతాదారులు భీమా పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

### ... టిజిబి బ్యాంక్ మేనేజర్ సాయిచరణ్

కాగజ్‌నగర్‌రూరల్,ప్రభాతవార్త :

ప్రతీ ఖాతాదారులు భీమా పథకాలను సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ రాసల్పిశాఖ మేనేజర్ సాయిచరణ్ అన్నారు. బుధవారం తెలంగాణ గ్రామీణ బ్యాంకు రాస్పలిశాఖ ఖాతాదారుడు గొరెగుట్ట గ్రామానికి చెందిన షేక్ కబీర్‌దాస్ ఇటీవల మరణించడంతో నామిని అయిన తన అతని భార్య బేగం బికి రూ. 2లక్షల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా బ్యాంక్ మేనేజర్ మాట్లాడుతూ ప్రతీ ఖాతాదారుడు ప్రధానమంత్రి జీవన జ్యోతి యోజన, ప్రధాన మంత్రి సురక్ష భీమా యోజన వంటి పథకాలను కల్గి ఉండాలని అన్నారు. ప్రధానమంత్రి జీవన జ్యోతి యోజన భీమా చేసుకునేందుకు 18 నుండి 50 సంవత్సరాల లోపు అర్హులని సంవత్సరానికి రూ. 436 చెల్లించాల్సి ఉంటుందని అన్నారు. ఈ భీమా చేసుకున్న వ్యక్తి ఏదైనా కారణంతో మరణించినట్లయితే రూ. 2లక్షల భీమా వర్తిస్తుందని అన్నారు. అదే విధంగా ప్రధానమంత్రి సురక్ష భీమా యోజన చేసుకునేందుకు 18 నుండి 70 సంవత్సరాల వారు అర్హులని సంవత్సరానికి రూ. 20 చెల్లించాల్సి ఉంటుందని ఈ భీమా చేయించుకున్న వ్యక్తి ప్రమాద మరణానికి రూ. 2లక్షలు భీమా వర్తిస్తుందని తెలిపారు. ప్రతీ ఖాతాదారుడు భీమా పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. భీమా కల్గి ఉండడం అనేది ఒక విధిగా అలవరచుకున్నట్లయితే తమ కుటుంబానికి భరోసా కల్పించిన వారవుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో క్షేత్రాధికారి జగదీష్, అకౌంటెంట్ ఉస్మాన్‌ఖాన్, నగదు అధికారి రాకేష్, గ్రామస్థులు, తదతరులు పాల్గొన్నారు.




## ఈస్‌గాం శివమల్లన్న ఆలయంలో షష్టిబోనాలు

కాగజ్‌నగర్‌రూరల్,ప్రభాతవార్త :

కాగజ్‌నగర్ మండలంలోని ఈస్‌గాం శివమల్లన్న స్వామి ఆలయంలో బుధవారం షష్టిబోనాల నిర్వహించారు. భక్తులు ఆయా ప్రాంతాల నుండి కుటుంబ సమేతంగా శివమల్లన్న స్వామి ఆలయానికి వచ్చి ఈ సంవత్సరం కొత్తగా వచ్చిన పంటతో బోనం వండి శివ మల్లన్న స్వామికి సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ ఆవరణలో కుటుంబ సమేతంగా సహపంక్తి భోజనాలు చేశారు. భక్తులు క్యూలైన్‌లో వెళ్లి ఆలయంలో శివ మల్లన్న స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ పూజారులు నరహరి శర్మ, సంతోష్ శర్మలు భక్తులచే పూజలు చేయించారు.. ఆలయానికి వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా ఎమ్మెల్యే కోనేరు కోనప్ప సూచనల మేరకు ఈస్‌గాం సర్పంచ్ మల్లేష్ గ్రామ పంచాయతీ ద్వారా మున్సిపల్ కాగజ్‌నగర్ వారి ఆధ్వర్యంలో భక్తులకు మంచినీటి సౌకర్యం కల్పించారు. అదే విధంగా భక్తులకు వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేశారు. ఈస్‌గాం పోలీసుల ఆధ్వర్యంలో పర్యవేక్షణ ఆలయ కమిటి ఆధ్వర్యంలో అన్ని సౌకర్యాలు కల్పించారు. చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో వేణుగోపాల్ గుప్తా, చైర్మన్ ఇందారపు రాజేశ్వర్‌రావు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ఏజెన్సీ ప్రాంతాల్లో జిఓ నెం.3ను యధావిధిగా కొనసాగించాలి

### ... ఏటీఏ జిల్లా అధ్యక్షుడు తలండి లక్ష్మణ్

వాంకిడి,ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏజెన్సీ ప్రాంతాల్లో జిఓ నెం.3ను చట్టం చేసి యధావిధిగా కొనసాగించాలని ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు తలండి లక్ష్మణ్ అన్నారు. బుధవారం వాంకిడి మండలంలోని గిరిజన సంక్షేమశాఖ ఆశ్రమ ఉన్నత పాఠశాల బంబారలో ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ (ఏటీఏ) సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని సభ్యత్వ నమోదు చేయించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాల్లో జిఓ నెం.3ను యధావిధిగా కొనసాగించేందుకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చట్టం చేయాలని అదే విధంగా జిఓ నెం.317 ద్వారా రాష్ట్రంలోని ఉద్యోగ, ఉపాధ్యాయులందరూ అనేక ఇబ్బందులు పడుతున్నందున వెంటనే జిఓ నెం.317ను రద్దుచేయాలని అన్నారు. ఆశ్రమ పాఠశాలల్లో అనేక ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయని వాటిని వెంటనే గిరిజన అభ్యర్థులచే భర్తీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కోట్నాక భీంరావు, కోట్నాక వెంకట్‌రావు, ఎర్మరాజు, సోయం జగన్నాథ్‌రావు, కుడిమేత జంగు, అర్క లక్ష్మణ్, మడావి మనోహర్, కొర్వేత మనోహర్ కైలాస్‌పతి, దేవ్‌రావు, దాదాజి, చరణ్‌దాస్,కర్సింగ సీతారాం, వెద్మ చిన్ను, ఆదివాసి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## బీసి విద్యార్థి యువజన పోరుయాత్ర గోడ ప్రతుల విడుదల

వాంకిడి,ప్రభాతవార్త :

బీసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ రూప్‌నార్ రమేష్ వాంకిడి మండల కేంద్రంలో బుధారం పోరుయాత్ర పోస్టర్లు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 20న ఆసిఫాబాద్‌లో జరగనున్న బీసి విద్యార్థి యువజన పోరుయాత్ర విజయవంతం చేయాలని అన్నారు. బీసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ సారధ్యంలో ఈనెల 2 నుండి జనవరి 8వ తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థి యువజన పోరుయాత్ర కొనసాగుతుందని, రాష్ట్రంలో బీసి వసతి గృహాల్లో మౌళిక వసతులు కల్పించాలని, పక్కా భవనాలు నిర్మించాలని, ఫీజు రీయింబర్స్‌మెంటన పెంచాలని, బీసి రిజర్వేషన్‌లు పెంచాలని, బీసి గురుకులాలకు పక్కా భవనాలు నిర్మించాలని తదితర డిమాండ్‌లతో విద్యార్థి యువజన పోరుయాత్ర జరుగుతుందని, ఈ యాత్రను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసి యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు ఆవిడపు ప్రణయ్‌కుమార్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వైరగడ మారుతి, సంఘం నాయకులు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్నులే మెంగాజి, వాడై బాబురావు, బెట్‌పెల్లి జయరాం, గుండేటి అశోక్‌కుమార్, నాయకులు పాల్గొన్నారు.



## దత్తత్రేయ ఆలయ అభివృద్ధికి కృషి

### ... జడ్పీచైర్‌పర్సన్ కోవలక్ష్మి

జైనూర్,ప్రభాతవార్త : దత్తత్రేయ ఆలయ అభివృద్ధికి కృషిచేస్తానని జడ్పీచైర్‌పర్సన్ కోవలక్ష్మి అన్నారు. బుధవారం మండలంలోని సంబాజిగూడా గ్రామ శివారులో గల దత్తత్రేయ ఆలయాన్ని సందర్శించారు. మంగళవారం జడ్పీచైర్‌పర్సన్ వేయించిన బోరును పరిశీలించారు. ఆలయ అభివృద్ధికి తన వంతు కృషిచేస్తానని హామీ ఇచ్చారు. ఆలయం ముందు మండపం, ఆలయానికి వచ్చేందుకు భక్తులకు స్టెప్స్, రోడ్డు సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు. స్టెప్స్,మండపం, రోడ్డు ఏర్పాటు ఎంత ఖర్చు వస్తుందో ప్రణాళిక తయారు చేసి ఇవ్వాలని ఎంపీడీఓను సూచించారు. ఈ సందర్భంలో జడ్పీచైర్‌పర్సన్ తనయుడు కోవసాయి, రాష్ట్ర హజ్ కమిటి సభ్యుడు ఇంతియాజ్‌లాల, సర్పంచ్‌లు మడావి భీంరావు, రాహుల్, గోవింద్‌రావు, నాయకులు సమాదన్, సతీష్, శ్రీమరి, శంకర్,తదితరులు ఉన్నారు.

# కుమ్రంభీం ఆసిఫాబాద్ వార్త

## బీసి విద్యార్థి, యువజన పోరుయాత్ర పోస్టర్ల ఆవిష్కరణ

కాగజ్‌నగర్,ప్రభాతవార్త :

బీసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 20న కాగజ్‌నగర్ పట్టణంలో, ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో జరుగనున్న బీసి విద్యార్థి యువజన పోరుయాత్రని విజయవంతం చేయాలని బీసి సంక్షేమ సంఘం జిల్లా



అధ్య క్షుడు డాక్టర్ రమేష్ అన్నారు. బుధవారం పోరుయాత్రకు సంబంధించిన పోస్టర్లను కాగజ్‌నగర్ పట్టణంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ సారధ్యంలో ఈనెల 2 నుండి జనవరి 8వ తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థి, యువజన పోరుయాత్ర కొనసాగుతుందని రాష్ట్రంలో బీసి వసతి గృహాల్లో మౌళిక వసతులు కల్పించాలని, పక్కా భవనాలు నిర్మించాలని, ఫీసు రీయింబర్స్‌మెంట్ పెంచాలని, బీసి రిజర్వేషన్‌లు పెంచాలని, బీసి గురుకులాలకు పక్కా భవనాలు నిర్మించాలని తదితర డిమాండ్లతో విద్యార్థి యువజన పోరుయాత్ర జరుగుతుందని ఈ యాత్రను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసి యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు ఆవిడపు ప్రణయ్‌కుమార్, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వైరగడలే మారుతి పటేల్, బిసి సంఘం రాష్ట్ర నాయకులు కోట వెంకన్న, డాక్టర్ గజ్జల లక్ష్మణ్, డాక్టర్ సంతోష్ జైశ్వాల్, బీసి యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సైద నాగరాజు, కాగజ్‌నగర్ నియోజకవర్గ నాయకులు పుల్గం వెంకన్న, బీసి సంక్షేమ సంఘం ఆసిఫాబాద్ మండల అధ్యక్షుడు సాయికృష్ణ, బీసి విద్యార్థి సంఘం జిల్లా నేత గడ్డల ప్రణయ్, సాగర్, తదితరులు పాల్గొన్నారు.

## పీఎంఏజేవై పథకంపై అవగాహ గ్రామసభ

బెజ్జూర్,ప్రభాతవార్త :

బెజ్జూర్ మండలంలోని తుమ్మలగూడ గ్రామ పంచాయతీలో బుధవారం ప్రధానమంత్రి అనసూచిత్ జాతీయ అభ్యోదయ పథకంపై అవగాహన గ్రామసభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సీ కార్పొరేషన్ ఈడీ సజీవన్ మాట్లాడుతూ పీఎంఏజేవై పథకానికి వందశాతం ఎస్సీ జనాభా ఉన్న తుమ్మలగూడ గ్రామం ఎంపికైందని, ఈ పథకంలో భాగంగా ముందుగా రైతులందరికి బోర్‌వెల్ ద్వారా నీటి సౌకర్యం, మోటర్ విద్యుత్ కల్పించడం జరుగుతుందని ఈ పథకం 5 సంవత్సరాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కావున గ్రామంలోని లబ్దిదారులంతా ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకుని అభివృద్ధి చెందాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లలిత, ఎంపీడీఓ రమేష్‌రెడ్డి, తహసీల్దార్ శ్రీపాల్, ఏడీఏ రాజుల నాయుడు, ఏఈ అంజల్‌కుమార్,కోఆప్షన్ సభ్యుడు బషరత్‌ఖాన్, టీఆర్ఎస్ నాయకులు డోకె వెంకన్న, ఏపీఎం తిరుపతి, ఏఈఓ రవితేజ, గ్రామ రైతులు పాల్గొన్నారు.



## అభివృద్ధి పనులను నిర్ధేశిత గడువులోగా పూర్తి చేయాలి

### - జిల్లా కలెక్టర్ భారతి హోళీకేరి

మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త :

చెన్నూర్ నియోజకవర్గంలోని పురపాలక సంఘాల పరిధిలో కొనసాగుతున్న అభివృద్ధి పనుల లక్ష్యాలను నిర్ధేశిత గడువులోగా పూర్తి చేసే విధంగా అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యవేక్షిస్తూ తగు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ భారతి హోళీకేరి అన్నారు. బుధవారం జిల్లాలోని చెన్నూర్ మండలం పురపాలక సంఘాల పరిధిలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులను మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్, మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస్‌రావు దేశపాండేలతో కలిసి పరిశీలించారు. అంతకు ముందు మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. క్రీడా రంగాన్ని ప్రోత్సహించే విధంగా ప్రభుత్వం చేపట్టిన తెలంగాణ క్రీడా ప్రాంగణాల నిర్మాణాలలో భాగంగా కేటాయించిన ప్రాంగణాల పనులను త్వరితగతిన పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని తెలిపారు. హరితహారం కార్యక్రమంలో 2022-23 సంవత్సరానికి గాను నిర్ధేశించిన లక్ష్మాలను సాధించేలా మొక్కలు సిద్ధం చేయడంతో పాటు నాటి సంరక్షణ చర్యలు తీసుకోవాలని పల్లె ప్రకృతి వనం, పట్టణ ప్రకృతి వనాలలో మొక్కల నిర్వహణ సక్రమంగా నిర్వహించాలని, సకాలంలో మొక్కలను నీరు అందించాలని సూచించారు. అనంతరం పట్టణంలోని కేసీఆర్ పార్కు 30 పడకల ఆసుపత్రి, సమీకృత కూరగాయల, మాంసం మార్కెట్ పెద్ద చెరువు ట్యాంక్ బండ్ పనులతో పాటు సెంట్రల్ లైటింగ్, రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించి అధికారులకు తగు సూచనలు సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయితీ అధికారి అజ్మత్ అలీ, ఈజీఎస్, ఏపీఓ గంగాభవాని, మున్సిపల్ ఇంజనీర్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## డిసెంబర్ 12న ఐటిఐ కళాశాలలో అప్రెంటిస్ మేళా

జన్నారం, ప్రభాతవార్త :

మండల కేంద్రంలోని ఐటిఐ కళాశాలలో డిసెంబర్ 12న ఎంఎస్‌డిఈ మరియు సి, ఇ అండ్ టి హైదరాబాద్ వారి ఉత్తర్వుల మేరకు వివిధ పరిశ్రమలలో ఉద్యోగాల నియామకానికి ప్రధాన మంత్రి జాతీయ అప్రెంటిస్ మేళా నిర్వహిస్తున్నామని ఐటిఐ ఉత్తీర్ణులైన అభ్యర్థులు అందరూ ఈ అప్రెంటిస్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ ఐటిఐ కళాశాల ప్రిన్సిపల్ పి.శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అప్రెంటిస్ మేళాకు ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల జిల్లాలకు సంబంధించిన అర్హులైన అభ్యర్థులు తమ వెంట సంబంధిత విద్యార్హత కలిగిన ధృవ పత్రాల జిరాక్స్ కాపీలను తీసుకుని రావాలని, అలాగే అప్రెంటిస్ వెబ్‌సైట్ నందు రిజిస్ట్రేషన్ చేసుకుని డిసెంబర్ 12న అప్రెంటిస్ మేళాకు హాజరు కావాలని తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు ప్రతినెలా స్టైఫండ్ ఇవ్వబడుతుందని, ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మేళాకు హాజరయ్యే అభ్యర్థులు తమవెంట 1) ఎస్ఎస్‌సి సర్టిఫికేట్ 2) ఐటిఐ సర్టిఫికేట్ మరియు మార్క్ షీట్ 3) ఆధార్‌కార్డు 4) పాన్ కార్డు 5) రెండు పాస్‌పోర్ట్ ఫోటోలు 6) అప్రెంటిస్ రిజిస్ట్రేషన్ కాపీ వెంట తెచ్చుకోవాలని తెలిపారు. మేళాకు సంబంధించిన వివరాల కోసం ఐటిఐ కళాశాల ప్రిన్సిపాల్ పి.శ్రీనివాస్‌ను సెల్: 9866435005 ద్వారా సంప్రదించాలని తెలిపారు.



## మంచిర్యాల వార్త

## ఈ నెల 10న మంచిర్యాల జిల్లా సమగ్ర స్వరూపం గ్రంధావిష్కరణ

మంచిర్యాల, ప్రభాతవార్త :

తెలంగాణ సారస్వత పరిషత్తు ఆధ్వర్యంలో రూపొందించిన మంచిర్యాల జిల్లా సమగ్ర స్వరూపం గ్రంధావిష్కరణ ఉత్సవం ఈ నెల పదవ తేది శనివారం మంచిర్యాల రైల్వే ఓవర్ బ్రిడ్జి పక్కన గల శ్రీ సరస్వతీ శిశుమందిర్ పాఠశాల సమావేశ మందిరంలో నిర్వహిస్తున్నామని జిల్లా కోర్ కమిటీ కన్వీనర్ గోపగాని రవీందర్ తెలిపారు. బుధవారం సాయంత్రం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... జిల్లా ఉత్సవంలో తెలంగాణ సారస్వత పరిషత్తు రాష్ట్ర అద్యక్షులు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి, ప్రధాన కార్యదర్శి డా॥ జుర్రు చెన్నయ్యలతో పాటు ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ భారతి హహోళీకేరి శాసనసభ్యులు నడిపెల్లి దివాకర్‌రావు, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ నల్లాల భాగ్యలక్ష్మిలు పాల్గొంటున్నారని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా కోర్ కమిటీ సభ్యులు కొండు జనార్ధన్, గుండేటి యోగేశ్వర్, అల్లాడి శ్రీనివాస్, దండ నాయకుల వామన్‌రావు, తోకల రాజేశం నీలాదేవి పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు

ఖానాపూర్, ప్రభాతవార్త :

ఖానాపూర్ ఫ్లోర్ లీడర్ డిసిసి ప్రధానకార్యదర్శి రాజురా సత్యం



ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో రాజురా, బావపూర్ గ్రామాలకు చెందిన 50 మంది యువకులు, ఇద్దరు వార్డుమెంబర్‌లతో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈసందర్భంగా రాజురా సత్యం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దయానంద్ మాట్లాడుతూ ఖానాపూర్ నియోజకవర్గం మొత్తంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడానికి కంకణం కట్టుకున్నామని, యువకులను చైతన్యపర్చి భారతదేశ స్వాతంత్ర్య సమయం నుంచి నేటి వరకు కేవలం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న కాంగ్రెస్ పార్టీనీ క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడానికి యువకులు కదిలిరావాలని పిలుపునిచ్చారు. ఖానాపూర్‌లో కొనసాగుతున్న బిజెపి అధ్యక్షుడి పాదయాత్ర సందర్భంగా యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరడాన్ని స్వాగతించారు. మతాల మద్య చిచ్చుపెట్టి అధికారంలోకి రావడానికి ఒక పార్టీ తెలంగాణ ఆత్మ గౌరవనినాదంతో ముందుకొచ్చి తెలంగాణ రాష్ట్రాన్ని అంధకారంలోకి నెట్టిన మరొక పార్టీలను కాదని ప్రజాస్వామ్య పార్టీ అయిన కాంగ్రెస్ పార్టీ వైపు యువకులు చూస్తున్నారని నేటి చేరికలే సాక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు దొనికెని దయానంద్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ రాజురా సత్యం, మాజీ జడ్పి కో ఆప్షన్ సభ్యులు యూసుఫ్‌ఖాన్, కౌన్సిలర్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కిశోర్ నాయక్, మండల ప్రధాన కార్యదర్శి షబ్బీర్ పాషా, పట్టణ అధ్యక్షులు నిమ్మల రమేష్, సీనియర్ నాయకులు కౌన్సిలర్ అమనుల్లా ఖాన్, మాజీ మార్కెట్ కమిటి అధ్యక్షుడు కడార్ల గంగనర్సయ్య, మాజీ వైస్ ఎంపిపి తోట సత్యం, మైనార్టీ జిల్లా నాయకులు జహీర్ అహ్మద్, సలీం ఖాన్, జిల్లా నాయకులు శెట్టి శ్యామ్, మోహన్‌రావు, మైనార్టీ మండల నాయకులు షౌకత్ పాషా, అజ్మత్ ,యూసుఫ్, లక్ష్మిపతి తదితరులు పాల్గొన్నారు.

## ఆమ్ ఆద్మీ పార్టీ మంచిర్యాల జిల్లా నాయకుల విజయోత్సవ సంబరాలు

మంచిర్యాల, ప్రభాతవార్త :

మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఐబి ప్రాంతంలో ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు డిల్లీలో మున్సిపల్ కార్పోరేషన్ ఆఫ్ డిల్లీ ఎన్నికల ఫలితాల్లో ఆమ్ ఆద్మీ పార్టీ 134 సీట్లతో ఘనవిజయాన్ని పొందిన సందర్భాన్ని పురస్కరించుకొని నాయకులు పటాకులు పేల్చి స్వీట్లు తినిపించుకుని విజయోత్సవ సంబరాలు జరిపారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు మాట్లాడుతూ... గత 15 సంవత్సరాలుగా ఎంసీడీలో అధికారంలో ఉండి బిజేపి పార్టీ పూర్తిగా అవినీతి అక్రమాలకు పాల్పడుతూ డిల్లీ ఎంసీడీని పూర్తిగా బ్రష్టు పట్టించిందని ఈ సారి గత 15 సంవత్సరాలు బిజేపీ పట్టించిన చెత్తను ఊడ్వడానికి ఆమ్ ఆద్మీ పార్టీకి అరవింద్ కేజ్రీవాల్ గారికి పట్టం కట్టారని మాట్లాడారు. తెలంగాణలో కూడా ఆమ్ ఆద్మీ పార్టీ టిఆర్ఎస్ పార్టీ చేస్తున్న అవినీతి రాజకీయాలను ఊడ్చడానికి ఇక్కడ కూడా సిద్దమవుతుందని నాయకులు అన్నారు. డిల్లీలో ఇంతటి ఘన విజయాన్ని అందించనటువంటి ప్రజలందరికి కూడా ఆమ్ ఆద్మీ పార్టీ మంచిర్యాల్ జిల్లా తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా నాయకులు నల్ల నాగేంద్రప్రసాద్, నయీం పాషా చింతకింది తిరుపతి, కొంటు రాజు, కొంకా నగేష్, శ్రీనివాస్, రాకేష్, శివా, విజయకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు నమోదుకు నేడే చివరి రోజు

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :

1 జనవరి 2023 నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్క యువతీ, యువకులు ఓటరు లిస్టులో తమ పేర్లను నమోదు చేసుకోవాలని జిల్లా పాలనాధికారి ముషారఫ్ ఫారూఖీ అన్నారు. బుధవారం రోజు కెబి కాంప్లెక్స్ ఉట్నూర్ డిగ్రీ కాలేజీలో పిఓ ఐటిడిఎ వరుణ్‌రెడ్డి ఏర్పాటుచేసిన ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమంలో జిల్లా పాలనాధికారి మాట్లాడారు. ఈనెల 8వ తేది చివరి అవకాశం ఉందని, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతీ పోలింగ్ కేంద్రంద పరిధిలో బూతుస్థాయి అధికారి ఉంటారని, ఓటు నమోదు సంబంధిత దరఖాస్తు ఫారములు అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. మొదటి సారిగా ఓటరు లిస్టులో తమ పేరు నమోదు చేసుకోవాలంటే ఫారం-6 పూర్తిచేయాలని, ఫారం -7 ఓటరు లిస్టులో తొలగింపుకు, మరణించిన, ఇతర ప్రాంతాలకు వెళ్లిన వారికి ఉపయోగపడుతుందని, అలాగే ఫారం-8 ఓటరు జాబితాలో పేరు, చిరునామా, సవరణకు, ఒక పోలింగ్ స్టేషన్ నుంచి మరొక పోలింగ్ స్టేషన్‌కు మార్చుటకు, ఇతర వివరాలకు 1950 టోల్ ఫ్రీ నంబర్‌కు కాల్ చేయవచ్చని తెలిపారు. ఐటిడిఎ పీవో మాట్లడుతూ అర్హులైన ప్రతీ ఒక్కరూ ఓటరు జాబితాలో పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. ఇందుకు బూతుస్థాయి అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. ఆధార్ సీడింగ్, రిజిస్టర్ల నిర్వహణ పకడ్బందీగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాస్థానిక సంస్థల అదనపు కలెక్టర్ హేమంత్ బోర్కడే, ఉట్నూరు ఆర్డీవో సురేష్,తహసిల్దార్ భోజన్న, బూత్‌స్థాయి సూపర్‌వైజర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం పనిచేస్తుంది

ఆసిఫాబాద్‌రూరల్ ,ప్రభాతవార్త :

పేదల సంక్షేమం కోసమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని జడ్పీచైర్‌పర్సన్ కోవలక్ష్మి, ఎమ్మెల్యే ఆత్రం సక్కులను పేర్కొన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని స్థానిక ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో కళ్యాలణలక్ష్మి, షాదిముబారక్ ద్వారా మంజూరైన 65 చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ పథకాలు పేదింటి ఆడబిడ్డల కుటుంబాల్లో కళ్యాణ కాంతులు వెలుగుతున్నాయని అన్నారు. ఈ పథకాలు పేద ప్రజలకు ఎంతో ఆసరాగా నిలుస్తున్నాయని, అర్హులైన ప్రతీ ఒక్కరు ఈ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపి మల్లికార్జున్, జడ్పిటిసి అరిగెల నాగేశ్వర్‌రావు, సింగిల్ విండో చైర్మన్ అలిబిన్ హైమద్, మండలంలోని ప్రజా ప్రతినిధులు, టీఆర్ఎస్ నాయకులు, ఉన్నారు.



## నిషేదిత గుడుంబా తయారుచేస్తు పరారీలో ఉన్న వ్యక్తుల పట్టివేత

ఖానాపూర్, ప్రభాతవార్త :

నిషేదిత గుడుంబా తయారుచేస్తు పరారీలో ఉన్న వ్యక్తులను మంగళవారం రోజు తహసిల్దార్ ముందు బైండోవర్ చేశారు. ఈ కేసులో నింధితులుగా ఉండి పరారీలో ఉన్న మాలావత్ లక్ష్మి, నీలా, సపావట్ కమల, గడ్డం చంద్రవ్వ, బుక్యా లక్ష్మిలను తహసిల్దార్ ముందు హాజరు పర్చారు. గుడుంబా తయారుచేయకుండా సత్ప్రవర్తన కలిగి ఉండేందుకు క్రిమినల్ ప్రొసిజర్ కోడ్ సెక్షన్ 110 కింద తహసిల్దార్ ముందు హాజరుపర్చినట్లు ఎక్సైజ్ ఎస్సై రాయబారపు రవికుమార్ తెలిపారు. అలాగే నింధితులుగా ఉన్న గొడిసెర గ్రామస్థులు మ్యాదరి విజయ, ఊరడి చిన్నక్క, సౌందర్య, మ్యదరి నర్సవ్వ తదితర గ్రామాలకు చెందిన వ్యక్తులు ఉన్నట్లు గుర్తించి వీరిని కూడా బైండోవర్ చేసినట్లు తెలిపారు.

# మహి మాన్విత అంజన్న ఆలయానికి మహర్ధశ

- అంజన్న ఆలయానికి 100 కోట్లు
- ఎట్టకేలకు కేసీఆర్ నోట కొండగట్టుకు నిధుల హామీ
- సిఎం ప్రకటనతో కొండగట్టులో సర్వత్రా హర్షం





**మల్యాల, ప్రభాత వార్త:** అంతా అనుకున్నట్లే సిఎం కేసీఆర్ ప్రత్యేక వ్యూహంతో జగిత్యాల పర్యటనకు వచ్చిన సందర్భంలో ఎన్నో ఏళ్ళుగా అభివృద్ధికి నోచుకుని కొండగట్టు ఆలయ అభివృద్ధికి రూ. 100 కోట్లు నిధులు మంజూరు చేస్తామని హామీ ఇవ్వడం సర్వత్ర హర్షిస్తున్నారు. ఉత్తర తెలంగాణలోనే ప్రముఖ పుణ్యక్షేత్రమైన మల్యాల మండలం కొండగట్టులోని శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయం అభివృద్ధికి నోచుకోక ఎన్నో అవస్థలు పడుతూండగా రెండోసారి అధికారంలోకి వచ్చిన సిఎం కేసీఆర్ ఒక్కసారన్నా స్వామివారి ఆలయానికి రాకపోవడంతో పాటు కొండగట్టు ఆలయ అభివృద్ధికి ఇప్పటి వరకు ఒక్క పైసా ఇవ్వలేదన్నా విమర్శలు జోరందుకున్న నేపథ్యంలో జగిత్యాల జిల్లాకు వచ్చిన కేసీఆర్ జనం సాక్షిగా కొండగట్టు ఆలయం అభివృద్ధి చేసి తీరుతామని, ఇందుకు 100 కోట్లు కేటాయిస్తున్నట్లు కూడా ఆయన ప్రకటన చేయడంతో కొండగట్టు రూప రేఖలు మారిపోతాయని పలువురు ఆశిస్తున్నారు. సిఎం ఆలస్యంగానైనా స్పందించి కొండగట్టు అభివృద్ధికి నిధులు ఇస్తానని, ఎంతో మహిమ గల దేవుడు అంజన్న స్వామి అని ఆలయానికి త్వరలోనే తానే స్వయంగా వచ్చి ఆగమ శాస్త్ర స్థపతులు ఆధ్వర్యంలో దేశంలోనే బ్రహ్మండమైన రీతిలో ఆలయాన్ని రూప రేఖలు తీర్చిదిద్దేందుకు అన్ని ఏర్పాట్లను తానే సమీక్షస్తానని కూడా పేర్కొనడం ఈ ప్రాంత వాసులు, యావత్ భక్తలోకం ఆనందం వ్యక్తం చేస్తున్నారు. యాదాద్రి తరహాలోనే కొండగట్టు ఆలయ అభివృద్ధి చేస్తామని ఎన్నో సార్లు మంత్రులు, నాయకులు హామీలు ఇచ్చినప్పటికి ఆలయానికి మాత్రం నిధులు కేటాయించకుండా జరిగిన కాలయాపన కు జగిత్యాలలో జరిగిన సభ సాక్షిగా సిఎం నిధులు కేటాయిస్తున్నట్లు తిప్పి కొట్టడం విపక్షాల నోటికి తాళం వేసినట్లు ప్రకటించడం టిఆర్ఎస్ నాయకులకు మరింత ఉత్సాహం రేకెత్తించింది. సిఎం ఇచ్చిన హామీతో కొండగట్టు ఆలయ అభివృద్ధికి అడుగులు పడతాయన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

# 18 సంవత్సరాలు నిండిన యువతి, యువకుల ఓటరుగా నమోదు చేయాలి

- రాష్ట్ర ఎన్నికల సంయుక్త ప్రధాన అధికారి రవికిరణ్



**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :** రాజన్న సిరిసిల్ల జిల్లాలో 18 సంవత్సరాలు నిండిన యువతి, యువకులు ఓటరుగా నమోదు చేసుకోవాలని రాష్ట్ర ఎన్నికల సంయుక్త ప్రధాన అధికారి రవికిరణ్ అన్నారు. గురువారం సమీకృత కార్యాలయంలో నిర్వహించిన సమావేశలంలో రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి మాట్లాడుతూ ప్రత్యేక ఓటరు సవరణ జాబిత 2023 రుపకల్పన అర్హత గల ప్రతి ఒక్కరు ఓటర్ నమోదు అయ్యేల చూడాలని అర్డివోలు, తహశీల్దార్ లను అదేశించారు. నవంబర్ 9నుండి డిసెంబర్ 7వరకు జిల్లా వ్యాప్తంగా ఫారం 6 దరఖాస్తులన్నింటిని పెండింగ్ లేకుండా చూడాలన్నరు. ఫారం 7,8 దరఖాస్తులు డిస్పోజ్ క్వాలిటిగా చేయాలన్నారు. అప్ లైన్‌లో వచ్చిన దరఖాస్తులను అప్‌లోడ్ చేయాలన్నారు. కళాశాలలో ఏమైన ఫామ్ 6 దరఖాస్తులు విద్యార్థుల వద్ద ఉంటే వెంటనే సేకరించాలన్నారు. ఫారం 7 దరఖాస్తులను క్షేత్ర స్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని తెలిపారు. సదరాం డేటాతో దివ్యాంగుల ఓటర్ల జాబితను సరిపోల్చి అర్హులై ఉండి ఓటరుగా నమోదు కాకపోతే వెంటనే ఓటరుగా నమోదు చేయాలని అన్నారు. ప్రతి వారం గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి వారం వారి ఓటరు నమోదు, అర్జిల పరిష్కరం ప్రగతిని రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందించి సంబందిత రశీదులను తీసుకోవాలని సూచించారు. అదనపు కలెక్టర్లు సత్య ప్రసాద్, ఖీమ్యానాయక్, అర్‌డివో శ్రీనివాస్ రావు, పవన్ కుమార్, ఎమ్మార్లులు పాల్గొన్నారు.

# స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, ఆర్డీఓతో సమావేశం

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** మంథని ఆర్డీఓగా నూతనంగా పదవీ బాధ్యతలు స్వీకరించిన వీరబ్రహ్మాచారి సింగరేణి అధికారులు, పెద్దంపేట గ్రామస్థులతో రామగిరి గెస్ట్‌హౌస్‌లో గురువారం సమావేశాన్ని ఏర్పాటు చేశారు. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ నర్సింహమూర్తి, ఆర్జీ 2 జిఎం ఎ.మనోహర్, సీనియర్ ఎస్టేట్స్ అధికారి సునీత, పెద్దంపేట గ్రామస్థులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఓసిపి 3 విస్తరణలో భాగంగా పెద్దంపేట సింగరేణి యాజమాన్యం ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామస్థులకు రావాల్సిన అన్ని రకాల పరిహారాలను అందించడం జరిగిందని, బొగ్గు ఉత్పత్తికి ఆటంకం కలగకుండా త్వరితగతిన ఖాళీ చేసి సింగరేణి సంస్థకు అందించే విషయాలపై చర్చించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు వారి దృష్టికి తీసుకు వచ్చిన సమస్యలపై పరిష్కరించే దిశగా కృషి చేయడం జరుగుతుందని వారు తెలిపారు.



# దళిత బంధు విజయగాధల బుక్లెట్‌ను సీఎంకు అందజేసిన కలెక్టర్



**కరీంనగర్ ప్రతినిధి,ప్రభాతవార్త:**

దళిత బంధు విజయగాధల బుక్లెట్‌ను సీఎం కేసిఆర్‌కు, జిల్లా కలెక్టర్ ఆర్వి కర్ణన్ అందజేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్, గురువారం కరీంనగర్‌లో మాజీ మేయర్ రవీందర్ సింగ్ కూతురు వివాహానికి హాజరయ్యారు. అనంతరం నగరంలోని రాష్ట్ర బీసి సంక్షేమ పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ ఇంట్లో తేనెటివిందు కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గంలో పైలేట్ ప్రాజెక్టుగా చేపట్టిన దళితబంధు లబ్దిదారుల విజయగాధలతో కూడిన బుక్లెట్‌ను ముఖ్యమంత్రికి అందించి, వివరాలను కలెక్టర్ తెలియజేశారు. హుజురాబాద్ నియోజకవర్గంలో 18021 దళితబంధు యూనిట్లను గ్రౌండింగ్ చేసినట్లు ముఖ్యమంత్రికి వివరించారు. దళితబంధు పథకం ద్వారా ఆర్థికంగా, సామజికంగా లబ్దిదారులు ఎదిగిన తీరు వివరాలను బుక్లెట్‌లో పొందుపరిచినట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో దళితబంధు అమలు తీరుపై హర్షం వ్యక్తం చేస్తూ జిల్లా కలెక్టర్‌ను, ముఖ్యమంత్రి అభినందించారు.

# 7ఎల్ఇపి స్టవ్వింగ్ పనులను పరిశీలించిన జిఎం



**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** సింగరేణి ఆర్జీ 2 పరిధిలోని జిడికె 7ఎల్ఇపి గని బాటం ఆష్ స్టవ్వింగ్ పనులను ఏరియా జిఎం ఎ.మనోహర్ గురువారం పరిశీలించారు. గనిలోని 3 సీమంలో నడుస్తున్న స్టవ్వింగ్ పనుల గాలరీలలో పూర్తిగా బాటం ఆష్ నింపుతూ ప్యానల్స్ మూసే విధానాన్ని ఆయన అధికారులతో పరిశీలించి సూచనలు చేశారు. రైల్వే ట్రాక్ ఉన్న ఏరియాను పరిశీలించి రక్షణ పరమైన ఇబ్బందులు తలెత్తకుండా బాటం యాష్ పూర్తిగా స్టవ్వింగ్ జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. వారి వెంట వకీలుపల్లి ప్రాజెక్ట్ అధికారి శ్రీనివాస్ రెడ్డి, గని మెనేజర్ నీలేష్ మహేంద్ర తదితరులున్నారు.

# పిల్లల పోషణపై తల్లిదండ్రులు దృష్టి సారించాలి

- అదనపు కలెక్టర్ మకరంద్



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** పిల్లల పోషణపై తల్లిదండ్రులు దృష్టిసారించాలని అదనపు కలెక్టర్ మకరంద్ పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలో మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో అంగన్వాడీ కేంద్రంలో గుర్తించబడిన 0-5 సంవత్సరాల లోపు అతితీవ్రలోప పోషణ ఉన్న 19 మంది పిల్లలకు జిల్లాలోని మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి, పిల్లల వైద్య నిపుణులచే పర్యవేక్షణతో కూడిన అనుబంధ ఆహార కార్యక్రమంలో భాగంగా పిల్లలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థల) మంద మకరంద్ మాట్లాడుతూ అతి తీవ్ర లోప పోషణ ఉన్న పిల్లలను ఏ విధంగా వీటిద్వారా గుర్తిస్తున్నారని అంగన్వాడీ టీచర్లను వైద్యులను అడిగారు. ప్రత్యేకంగా వచ్చిన ఎస్ఎఎమ్ పిల్లల ఎత్తులు, బరువులు పరిశీలించారు. అదేవిధంగా అంగన్వాడీ టీచర్లు ప్రతినెల నమోదు చేసే పిల్లల పెరుగుదల పర్యవేక్షణ కార్డులను పరిశీలించారు. అతితీవ్ర లోప పోషణ పిల్లల తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడుతూ పిల్లల పోషణపై దృష్టి సారించాలని అందులో బాగంగా పిల్లలు లోప పోషణకు గురి అయినప్పుడు వైద్యులను సంప్రదించడానికి కొంత సమయాన్ని పిల్లల కోసం వెచ్చిస్తే వారు భవిష్యత్తులో జీవితంలో ఎప్పటికీ ఆరోగ్యకరమైన జీవితాన్ని గడుపుతారని తల్లిదండ్రులకు తెలియజేశారు. అదేవిధంగా వైద్యులను సంప్రదించేటప్పుడు పాటించవలసిన, తెలుసుకోవలసిన విషయాల గురించి తల్లిదండ్రులకు తెలిపారు. తదుపరి పిల్లల వైద్య నిపుణులు మాట్లాడుతూ లోప పోషణ ఉన్న పిల్లల యొక్క ఆహార ఆరోగ్యానికి సంబంధించి పలు సూచనలు చేశారు. తర్వాత జిల్లా సంక్షేమ అధికారి మాట్లాడుతూ లోప పోషణ ఉన్న పిల్లలను గురించి చెప్తూ లోప పోషణ ఉన్న పిల్లలకు సరైన పోషణ ఆరోగ్య సేవలు వైద్యశాఖతో కలిసి ప్రతినెల వైద్య శిబిరాన్ని ఏర్పరిచి లోప పోషణ ఉన్న పిల్లలకు ఆరోగ్య పరీక్షలు చేసి మందులు అందించడం, కౌన్సిలింగ్ ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. దీనికి తల్లిదండ్రులందరు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి డా. బి. నరేష్, ఆర్ఎంవో చంద్రశేఖర్, పిల్లల వైద్య నిపుణులు డా. భూమేష్, డా. పూర్ణచందర్, డా. సంతోషి, ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. శ్రీనివాస్, సిడిపివోలు సంపద కుమారి, తిరుమలాదేవి, వీరలక్ష్మి, పోషణ అభియాన్, జిల్లా కోఆర్డినేటర్ మధుకుమార్, సూపర్వైజర్లు అంగన్వాడీ టీచర్లు, పోషణ అభియాన్ సిబ్బంది పాల్గొన్నారు.

